
దర్శించండి - తరించండి
# స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 331 | ది. 17-3-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-
VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 331 | Date : 17-3-2026 | Tuesday | Pages : 8 | Rs.1/-

## పొట్టి శ్రీరాములు గురించి గాంధీ వ్యాఖ్యలను గుర్తు చేసిన పవన్ కళ్యాణ్



**అమరావతి,మార్చి 16 (వార్తాప్రభ) :** అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ వేడుక తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచింది. ఈ విగ్రహాన్ని సీఎం చంద్రబాబు, డీప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ"శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే చాలు, ఒక ఏడాదిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను" అని గాంధీజీ అన్నారంటే, ఆయన సంకల్ప బలం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చని కొనియాడారు. రాజధాని ప్రాంతంలో ఇంతటి మహోన్నతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు మన చరిత్రను అందించినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# శ్రీరాములు త్యాగంతో రాష్ట్రం...
# రైతుల త్యాగంతో రాజధాని

### పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహావిష్కరణ సభలో ముఖ్యమంత్రి



- వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా.. ఆర్యవైశ్యులుగా పరిగణించేలా జీవో తెస్తాం
- ఇబ్బందుల్లేకుండా వ్యాపారాలు చేసుకునేలా ఆర్యవైశ్యులకు సహకరిస్తున్నాం
- అమరావతిలో తొలి భారీ శిల్పంగా అమరజీవి విగ్రహం
- రికార్డు స్థాయిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ మొదటి దశ పనులు





**అమరావతి,మార్చి 16 (వార్తాప్రభ) :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోగలిగినప్పుడే అమరజీవి పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని నిరంతరం గుర్తుపెట్టుకుని రాష్ట్రాభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగానే అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం ఏర్పాటైందని.. అమరజీవి త్యాగానికి గుర్తుగా ఆయన విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ పేరు సముచితమని సీఎం అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతిలోని శాఖమూరు పార్కులో పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఈ భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసింది. అమరావతిలో తొలి భారీ శిల్పంగా పొట్టి శ్రీరాములు విగ్రహం నిలుస్తుంది. శాఖమూరు పార్కులోని 6.80 ఎకరాల్లో అమరజీవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 6 నెలల రికార్డు కాలంలోనే ప్రాజెక్ట్ మొదటి దశ పనులను ట్రస్ట్ పూర్తి చేసింది. ఈ భారీ విగ్రహానికి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్ వినియోగించారు. రెండో దశలో మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..." స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు. ఆయన ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. అందరివాడు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు భారీ విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ అని పేరు పెట్టారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ఉంది.. స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉంది... ఇప్పుడు ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉంది. పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్కును ఆరు నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి... ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగు వారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంలో స్వాతంత్ర్యం తెచ్చారు... పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారు. ప్రాణాలను లెక్క చేయకుండా తెలుగు వారికి రాష్ట్రం కోసం పోరాడారు. పొట్టి శ్రీరాములు త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కేంద్రం నాందీ పలికింది. ఐదు దశాబ్దాల్లో అనునిత్యం అనేక విషయాల్లో పొట్టి శ్రీరాములు పోరాడారు. భార్య పిల్లలు చనిపోయిన తర్వాత ఆ బాధను దింగమింగి దేశ కోసం పోరాడారు. దళితుల ఆలయ ప్రవేశం కోసం పోరాడారు.. 29 రోజుల నిరాహార దీక్ష చేశారు. కనీసం నీళ్లు కూడా తాగకుండా 58 రోజుల దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేశారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలి"అని సీఎం చెప్పారు.

**తెలుగు జాతికి నిత్యం సమస్యలే...** "తొలుత మదరాసు ఏలుబడిలో ఉన్న తెలుగు ప్రజలు.. పొట్టి శ్రీరాములు పోరాటంతో ఆంధ్ర రాజధాని కర్నూలుగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ గా ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించింది. ఆ తర్వాత అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడింది. పొట్టి శ్రీరాములు వంటి వారి త్యాగాలను నిరంతరం గుర్తు పెట్టుకోవాలి... రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలి. అమరజీవి త్యాగ ఫలితంగా రాష్ట్రం వచ్చింది.. ఆయన స్ఫూర్తిని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. సమస్యలు వచ్చినా... ఇబ్బందులు వచ్చినా ప్రజలంతా సమిష్టిగా పని చేయాలి. తెలుగు జాతి గతంలోనూ... ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారింది. మూడు రాజధానులన్నారు... అసలు రాజధానే లేని పరిస్థితి తెచ్చారు. ఇప్పుడు ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతోంది. తెలుగు జాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది.. వివిధ సందర్భాల్లో కలిసి ఉంది. అందరికీ న్యాయం చేయగలినప్పుడే పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి. ఇది జరిగినప్పుడే పొట్టి శ్రీరాముల త్యాగానికి సార్థకత చేకూరుతుంది"అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**రాజధానిని మూడు ముక్కలాట చేశారు...** "తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయి. రాజధానితో గత పాలకులు ఆటలాడారు... బాధేస్తోంది. అమరావతిని శ్మాసనం అన్నారు.. ఎడారి అన్నారు.. ఇక్కడ రాజధాని ఉండకూడదన్నారు. పొట్టి శ్రీరాముల త్యాగాన్ని ముందుగా ఎవ్వరూ గుర్తించని విధంగానే... ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతుల త్యాగం ఓ స్ఫూర్తి.. చరిత్ర. 2019-24 మధ్య కాలంలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర. రాజధాని నిర్మాణానికి డబ్బులు లేనప్పుడు ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రాజధాని ఏర్పాటు ప్రారంభించాం. ప్రజలను భాగస్వాములను చేసి రాజధాని నిర్మాణం మొదలు పెట్టాం. రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయి. 21 నెలల పాటు మంచి ఫలితాలు సాధించేలా పాలన చేస్తున్నాం. సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. పోలవరం ఆంధ్రప్రదేశ్ జీవనాడి... ఇలాంటి ప్రాజెక్టును విధ్వంసం చేశారు. పోలవరం నిర్మాణం వేగంగా సాగుతోంది... పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండడమే కాదు... రాష్ట్రానికి రాజధాని కూడా ఉండాలి. నా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా రాజధానిని తీర్చిదిద్దుతాం.

## హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం - తెలంగాణ గవర్నర్



**హైదరాబాద్,మార్చి 16 (వార్తాప్రభ) :** హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రజాకేంద్రీకృత పాలన ప్రభుత్వం విధానమని అన్నారు. విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుందని తెలిపారు. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్‌ను అనుసరిస్తున్నామని అన్నారు. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుకుంటుందని అంచనాలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని గవర్నర్ తెలిపారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. జీహెచ్ఎంసీని ఇటీవల మూడు కార్పొరేషన్లుగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించినట్లు తెలిపారు. బయో ఆసియా సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానంగా కొనసాగుతోందని అన్నారు.

## ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్



**హైదరాబాద్, మార్చి 16 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారు. పలువురి తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు. బయట చిట్‌చాట్‌లు మానివేయాలని అన్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పే సమస్యలకు స్పందించాలని అన్నారు. ఇక నుంచి తాను కూడా ఎమ్మెల్యేలకు సమయం ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షాల ప్రతి అంశానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం మినహాయించవచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు. తాము ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సభలో మాట్లాడే సమయంలో విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బీఆర్ఎస్ హయాంలో జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్కలకు కూడా మైక్ ఇవ్వని సందర్భాలు ఉన్నాయని, కానీ తాము ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పార్టీ, ప్రభుత్వం లైన్‌లోనే స్పందించాలని సూచించారు.

## దుష్ప్రచారాలు నమ్మవద్దు.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**హైదరాబాద్/ఏలూరు,మార్చి 16 (వార్తాప్రభ) :** హైదరాబాద్ మొయినాబాద్ లో నిన్న జరిగిన జరిగిన డిన్నర్ పార్టీ సంఘటనలో తనపై వచ్చిన కథనాలను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఖండించారు. ఆదివారం పోలీసు విచారణ ముగించుకుని హైదరాబాద్ లోని తన నివాసానికి చేరుకున్న ఎంపీ మీడియాకు వీడియో ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. తాను ఎలాంటి వ్యక్తినో రెండేళ్లుగా ఏలూరు ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలు అందరికీ తెలుసునన్నారు. తనకు ఎటువంటి దురలవాట్లు లేవని, ఏ తప్పు చేయలేదని, కేవలం ఒక స్నేహితుడు పిలిస్తే కలవడానికి మాత్రమే మొయినాబాద్ వెళ్ళానని, కలిసి వచ్చే సమయంలో జరిగిన కొన్ని సంఘటనలపై మీడియాలో రకరకాల కథనాలు వచ్చాయని, వాటిని ఎవ్వరూ నమ్మవద్దని, పోలీసు విచారణకు సహకరిస్తానని, పూర్తి వివరాలతో త్వరలో ప్రజల ముందుకు వస్తానని ఎంపీ తన ప్రకటనలో తెలిపారు.

## అసెంబ్లీ లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ

**హైదరాబాద్,మార్చి 16 (వార్తాప్రభ) :** తెలంగాణ శాసనసభ ఆవరణలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర గౌరవానికి, సంస్కృతికి ప్రతీకగా నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో ప్రతిష్ఠించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర నేతలు అసెంబ్లీ ఆవరణలోని మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులర్పించారు.

IN THE COURT OF THE HON'BLE 2ND ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) : VIJAYAWADA

CREDITIOR - I.P.NO.55/2023

Between :
Eadhi Srinivasa Rao -------Petitioner
And
Kundeti Durga Rao and others -------Respondents

To.

**Respondent No.3**
Kundeti Venkata Durga Ramadevi
W/o.(Late) Durga Rao
D.No.11-4-9, 2nd floor, Annapurna Buildings, Haddar Saheb Street, Near Janda Chettu, Vijayawada-520002.

**Respondent No.4**
Kundeti Prasad
S/o.(Late) Durga Rao
D.No.11-4-9, 2nd floor, Annapurna Buildings, Haddar Saheb Street, Near Janda Chettu, Vijayawada-520002.

**Respondent No.5**
Kundeti Bhuvaneswari
D/o.(Late) Durga Rao
D.No.11-4-9, 2nd floor, Annapurna Buildings, Haddar Saheb Street, Near Janda Chettu, Vijayawada-520002.

Please take notice that the above petition posted to 09-04-2026 for your appearance and so that all of you are summoned to appear before the court on that day at 10.30 A.M. Else the suit will be decided in your absence.

**Court Adjournment Date: 09-04-2026**

**Bevara Atchuteswar, Gundu Gangadhar,**
**Advocates for Petitioner**
Vijayawada
Dt.12-03-2026

**మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
**O.S. No.69/2023**

Between :
State Bank of India
Rep By Its Branch Manager
Bhavanipuram Branch
Vijayawada`520012 --------Plaintiff
And
Katari Sankar
S/o Suryanarayana
R/o D.No: 6-30-2/6,
6th Cross Road Chandraiah Nagar, Guntur-522002 --------Defendant

పై నంబరు దావాలో వాది బ్యాంకు వారు మీపై రూ.3,37,000-00 లకు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు పైకోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకునే నిమిత్తము ది.29-04-2026వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
**డాక్టర్ ధారా సత్యనారాయణ**
**వాది బ్యాంకు తరపు న్యాయవాది**
**డాక్టర్ కడియాల బుచ్చిబాబు రోడ్డు,**
**మొగల్‌రాజపురం,**
**విజయవాడ-520010**
**సెల్ నెం: 9440320435**
విజయవాడ
10-03-2026

## గ్రామ పంచాయితీ కార్యాలయం,బోడవాడ
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.3/2026** **తేది : 16-03-2026**

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం, బోడవాడ గ్రామ పంచాయితీ నందు కాంట్రాక్టు లేబరు పోస్టులు 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా ది.1-4-2026 నుండి 31-3-2027 వరకు అనగా ఒక సం॥ము కాలము పనిచేయుటకు ది.25-3-2026 తేదీన ఉదయం గం॥ 11.00 ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయితీ కార్యాలయములో పంచాయితీ కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. టెండరు దారుల సమక్షంలో అదేరోజు మధ్యాహ్నం గం॥ 2.00 లకు హాజరు కాబడిన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయువలెను. టెండర్లు ఆమోదించుటకు మరియు నిలుపుదలచేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారం కలదు. ఇతర వివరములకు గ్రామ పంచాయితీ కార్యాలయంలో పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | టెండరు వివరము | టెండర్ కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా నిర్వహణ - 1 (ఒకరు) వ్యక్తుల సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | వీధి దీపముల నిర్వహణ - 1 (ఎలక్ట్రీషియన్) (ఒకరు) వ్యక్తుల సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి జీత బత్యాలు చెల్లిచబడును.
2) గతంలో పనిచేసిన వారికి అనుభవాన్ని బట్టి ప్రాదాన్యత ఇవ్వబడును.
3) పనిచేయు కాలములో హాజరు కాబడిన రోజులకు జీతం చెల్లించబడును. 4) టెండరు దారు ఏ కారణం చేత అయిన మానేసిన యెడల, వీదులకు మానేసిన యెడల ఎట్టి నోటీసులు లేకుండా విధుల నుండి తొలగించి ధరావత్తు పంచాయితీకి సర్దుబాటు చేయబడును.

**సం/-శ్రీమతి శీలం సంధ్య**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ, బోడవాడ**

**సం/-శ్రీ కె.నాగేశ్వరరావు**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ, బోడవాడ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం,గోకరాజుపల్లి
## టెండరు ప్రకటన

**తేది. 16-03-2026.**

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం, గొకరాజుపల్లి గ్రామ పంచాయితీలో 2026-27 సంవత్సరమునకు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్ట్ పద్దతిపై -3 (ముగ్గురు) వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు 2 వ్యక్తుల (ఇద్దరు) సప్లయి కోరుతూ ది.25-03-2026వ తేదీ ఉదయం 11 గంటలకు సీలు టెండరు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీస్ పనివేళ యందు అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం | టెండరు వివరము | టెండర్ కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | గ్రామ పంచాయితీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు-1 (ఒకరు) వ్యక్తుల సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు-1 (ఒకరు) వ్యక్తుల సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | గ్రామ పంచాయితీ ఏరియాలో మంచినీటి సరఫరా ట్యాంక్ నిర్వహించుటకు-1 (ఒకరు) వ్యక్తుల సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- మల్లెల శ్రీనివాసరావు**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ, గోకరాజుపల్లి**

**సం/- బొజ్జగాని గిరీష్**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ, గోకరాజుపల్లి**

## దస్తావేజులు పోయినవి

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ టౌన్, గుణదల, పడవలరేవు, డోరు నెం.45-1-63 కాపురస్తుడు మడిపల్లి రాజు గారి కుమారుడు మడిపల్లి రాజకిషోర్ అను నాకు నా నాయనమ్మగారైన మడిపల్లి మేరమ్మకు చెందిన విజయవాడ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్ట్రీ కాబడిన దస్తావేజు అనగా నెం.1053/1941గా గల విక్రయ దస్తావేజు మరియు నా తండ్రిగారైన మడిపల్లి రాజు మరియు మడిపల్లి జ్యోతి ప్రకాష్ రాజకుమారి, భర్త: జీవనాథ్ గార్ల పేరుతో గల నెం.265/బి3/1981గా విజయవాడ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్ట్రీ కాబడిన వీలునామా ఒరిజినల్ దస్తావేజుతోపాటు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను బండికి తగిలించుకొని మా ఇంటి వద్ద నుండి సూర్యారావుపేటలోని సివిల్ కోర్టుల వద్ద జిరాక్సు తీయించుకునేందుకు వెళ్లు సందర్భంలో ది.05-03-2026వ తేదీన మార్గమధ్యంలో జారిపడిపోయినవి. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకినను ఒరిజినల్ ఇంటి కాగితములు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9676079111

# పారిశుధ్య కార్మికులు విధులకు గైర్హాజరు అయితే చర్యలు తప్పవు

–కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ,మార్చి 16 (వార్తాప్రభ) :** ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు అయ్యే పారిశుధ్య కార్మికులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ హెచ్చరించారు.12వ సర్కిల్ పరిధిలోని గాంధీనగర్ బాల భవన్ సమీపంలో ఉన్న మస్తార్ కేంద్రాన్ని కమిషనర్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నలుగురు పారిశుధ్య కార్మికులు విధులకు హాజరు కాకపోవడం గమనించిన కమిషనర్, వారికి నోటీసులు జారీ చేయాలని సంబంధిత శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ముఖ్యంగా నగరంలోని ప్రధాన రహదారులు ప్రతి రోజు తెల్లవారుజామునే శుభ్రం చేయాలని సూచించారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. రాబోయే స్వచ్ఛ సర్వేక్షణ్ లో కాకినాడ నగరానికి మంచి ర్యాంకు రావాలంటే పారిశుధ్య కార్మికుల కృషి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సత్తిబాబు తదితరులు కమిషనర్ వెంట ఉన్నారు.

# అమరజీవికి నివాళులర్పించిన మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,మార్చి 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆయన జయంతి కార్యక్రమంలో భాగంగా పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఎమ్మార్వో పరిశీలించారు.

# వాసవీ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ కోపూరి శ్రీకాంత్ లండన్ పర్యటన



**పెడన,మార్చి 16 (వార్తాప్రభ) :** పెడన మండలం నందమూరు గ్రామంలోని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో కమ్యూనికేషన్ విభాగంలో ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న కోపూరి శ్రీకాంత్ పాలిటిక్స్ ఆఫ్ ఎమోషన్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు లండన్ వెళుతున్నారు. ఎమోషన్స్ ఆఫ్ క్లేఫ్ట్ ఐడెంటిటీ ఇన్ ది పోయిట్రీ ఆఫ్ జయంత మహాపాత్ర అనే అంశంపై మాట్లాడనున్నారు. ఈనెల 21 22 తేదీల్లో యూనివర్సిటీ ఆఫ్ లండన్ లో ఈ సదస్సు జరగనుంది. భారతీయ అంతర్జాతీయ కవి పద్మశ్రీఅవార్డు గ్రహీత శ్రీ జయంత మహాపాత్ర రచించిన కవిత్వం పై భౌతిక శాస్త్ర ప్రభావం అనే అంశంపై శ్రీకాంత్ ప్రసంగించనున్నారు. లండన్ వెళుతున్న శ్రీకాంత్ ను కళాశాల కరస్పాండెంట్ కాకి కుమార్ బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దోసపాటి బాబా ప్రిన్సిపాల్ రాజా శ్రీనివాసరెడ్డి అభినందించారు.

# మాజీ డిజిపి హెచ్ జె దొరకు ఘన నివాళి



**అమలాపురం,మార్చి 16 (వార్తాప్రభ) :** సూర్య వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన ఉమ్మడి రాష్ట్ర మాజీ డిజిపి హెచ్.జె దొర చిత్రపటానికి అమలాపురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలోని కుడుపూడి గోపాలకృష్ణ గోకులే జిమ్ వద్ద క్రీడాకారులు నివాళులర్పించారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణరావు మాట్లాడుతూ దొర టెన్నిస్ క్రీడాకారుడుగా ప్రాముఖ్యత సంపాదించుకున్నారని. అలాగే ఇంటిలిజెన్స్ విభాగంలో ఆయన పని చేసినప్పుడు నేర పరిశోధనలో కీలకంగా వ్యవహరించే వారిని అన్నారు. భారతదేశంలో అత్యంత కీలకమైన పోలీసు క్రీడ విభాగం జిల్లా అధ్యక్షుడిగా పని చేశారని.క్రీడాకారులతో అత్యంత సన్నిహితంగా దొర ఉండేవారని ఎమ్మెల్సీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుడుపూడి త్రినాథ్,చప్పిడి శోభన్ బాబు, ముంగర ప్రసాద్, షకీలా, పితాని చిన్న,గెద్దం భీమారావు, ఆకుల ఉమా,దొంగ రాంబాబు,కాంద్రేకుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు



**తిరువూరు,మార్చి 16 (వార్తాప్రభ) :** తిరువూరు ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు సర్వం సిద్ధం చేసిన విద్యాశాఖ అధికారులు తల్లిదండ్రులతో కలిసి పరీక్ష కేంద్రాలకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులు తిరువూరు నియోజకవర్గంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలు 17 ఏర్పాటు మొత్తం3117 పరీక్షలు రాయనున్న విద్యార్థిని పరీక్షలకు హాజరయ్యారు టెన్త్ క్లాస్ పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలి

● ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 15 వ తేదీ వరకు ఇంటికి వచ్చి పశువులకు టీకాలు వేస్తారు

● వెలగలేరులో గాలి కుంటువ్యాధిపై అవగాహన సదస్సులో పాల్గొన్న డాక్టర్.హనుమంతరావు





**జి.కొండూరు,మార్చి 16 (వార్తాప్రభ) :** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్.హనుమంతరావు పేర్కొన్నారు.జి.కొండూ రు మండలంలోని వెలగలేరు పశువైద్యశాలలో పశువైద్యాధికారి పంకజ్ పటేల్ ఆధ్వర్యంలో సోమవారం పశు పోషకులకు గాలి కుంటువ్యాధి, దాని నివారణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు విచ్చేసిన డాక్టర్ హనుమంతరావు గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని స్థానిక పశువైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా పాల ఉత్పత్తు లలో నాణ్యతను పెంచుతాయన్నారు.ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 15 వరకు ఇంటి వద్దకే వచ్చి టీకాలు వేస్తారని తెలిపారు.పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద ఇవి ఉచితంగా అందించబడతాయి, ఇవి వ్యాధి నుంచి పశువు లను, ముఖ్యంగా దూడలను రక్షిస్తాయన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులు మరియు దూడలు చనిపోయే ప్రమాదం ఉందని,సకాలంలో టీకాలు వేయించడం ద్వారా కాపాడవచ్చు అన్నారు. అలాగే పశువుల దాన,గడ్డి విత్తనాల వాడుక, మినీ గోకులాలు, రైతన్న–మీ కోసం మొదలైన వాటి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు.వెలగలేరు గ్రామ పరిధిలోని మొదటి రోజు 102 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధి కారి పంకజ్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్,సహాయ సంచాలకులు హరిహరనాథ్, యర్రగుంట శ్రీనివాసరావు,మిక్కిలి నేషయ్య,ది ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ మంచినేని రాజశేఖర్,పశువైద్య సహాయక సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మార్కెట్ పాటల నిర్వహణకు కౌన్సిల్ అనుమతి అవసరం లేదా...

● మండిపడిన కటకం ప్రసాద్.... ● పాటలను రుద్దుచేసిన కమిషనర్



**పెడన,మార్చి 16 (వార్తాప్రభ) :** ప్రతి సంవత్సరం నిర్వహించే మున్సిపల్ మార్కెట్ పాటలను కౌన్సిల్ రద్దు చేసింది. పాలకవర్గం చివరి సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయం ఇది. చైర్ పర్సన్ కటకం నాగ కుమారి అధ్యక్షతన సోమవారం జరిగిన సాధారణ సమావేశంలో సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ మాట్లాడుతూ కౌన్సిల్ దృష్టికి తీసుకురాకుండా పాటల తేదీని నిర్ణయించటం ఏంటని ప్రశ్నించారు. తమ అనుమతి లేకుండా వేలం పాటలు నిర్వహించడానికి వీలు లేదని అన్నారు. గెజిట్ మార్చే పక్షంలోనే ఈ విషయాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకు రావలసి ఉంటుందని కమీషనర్ కొండయ్య సమాధానం ఇచ్చినప్పటికీ సభ్యులు సంతృప్తి పడలేదు. తమ పదవీ కాలం పూర్తయిపోయిన తర్వాత వేలంపాటలు నిర్వహించుకోవచ్చు అని కటకం సూచించారు.దీంతో చేసేది లేక కమిషనర్ ఈ పాటలను రద్దు చేస్తున్నట్లు సభకు తెలిపారు. ఈ అంశానికి సంబంధించి అధికారులు ప్రజాప్రతి నిధుల మధ్య కొద్దిసేపు వాదన జరిగింది అజెండాలోని 20 21 22 23 అంశాలను తిరస్కరిస్తున్నట్లుగా వైస్ చైర్మన్ మహ్మద్ కాజా తెలిపారు. పొట్టి శ్రీరాములు కు నివాళి అర్పించే కార్యక్రమానికి సంబంధించి సభ్యులకు కమిషనర్ కనీస సమాచారం ఇవ్వకపోవటానికి ఖాజా తప్పు పట్టారు. వైస్ చైర్మన్ వ్యాఖ్యలకు చైర్ పర్సన్ నాగ కుమారి కూడా సమర్థించారు. ఈ విషయంలో కూడా అధికారులు కౌన్సిలర్ల మధ్య వాదన జరిగింది ఇంకా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాలనలో తమ అనుభవాలను పంచుకున్నారు. తమకు సహకరించిన అధికారులు సభ్యులు పాత్రికేయులకు చైర్పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు

# కృష్ణాజిల్లా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ గా సింగవరపు భాస్కర్ గణేష్ నియామకం



**హనుమాన్ జంక్షన్,మార్చి 16 (వార్తాప్రభ) :** నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కృష్ణాజిల్లా చైర్మన్‌గా సింగవరపు భాస్కర్ గణేష్ నియమితులయ్యారు.ఈ మేరకు యామక పత్రాన్ని నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు అంబటి నవ కుమార్ అందజేశారు. పర్యావరణ పరిరక్షణను ప్రధాన ధ్యేయంగా తీసుకొని ప్రకృతిలోని జీవులు, మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవులు మరియు వాటి పరిసరాల మధ్య సమతుల్య తను కాపాడుతూ పర్యావరణాన్ని సంరక్షించేందుకు నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కృషి చేస్తోందని భాస్కర్ గణేష్ అన్నారు. పంచభూతాలైన గాలి, నీరు,అగ్ని,భూమి, ఆకాశాలను కాలుష్యానికి గురికాకుండా పరిరక్షించడానికి ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ ఈసంస్థ పనిచేస్తోందని ఆ కార్యక్రమాలలో భాగంగా కృష్ణాజిల్లా చైర్మన్‌గా నన్ను నియమించడం జరిగిందని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు జల మరియు వాయు కాలుష్యాలను నియంత్రించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకేంద్ర పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖమంత్రి భూపేంద్ర యాదవ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మరియు పర్యావరణం, అటవీ,శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వ అధికారులు విశేషంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కార్యకలాపాలు కొనసాగుతాయనిభాస్కర్ గణేష్ చెప్పారు. కృష్ణా జిల్లా స్థాయిలో నన్ను చైర్మన్‌గా నియమించడానికి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంబటి నవ కుమార్,బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఏ.వి. శ్రీలక్ష్మి చేసిన కృషికి వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కృష్ణా జిల్లాలో సంస్థ చేపట్టే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తానని భాస్కర్ గణేష్ చెప్పారు. అలాగే తనకు ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అమరజీవి జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,మార్చి 16 (వార్తాప్రభ) :** ఆంధ్రుల గుర్తింపు కోసం తెలుగువారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని తన ప్రాణాలని త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్యప్రకాష్ సోమవారం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసులో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు మనల్ని మదరాశీలని పిలిచేవారని తెలుగు వారికి, తెలుగు భాష మాట్లాడే వారందరికీ కూడా ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని చెప్పి అప్పట్లో చాలా పెద్ద పెద్ద ఉద్యమాలు జరుగుతుండగా ఈయన ప్రత్యేక రాష్ట్ర సాధనకై మద్రాసులో నిరాహార దీక్షను ప్రారంభించారు అఖిల భారత గాంధీ స్మారకనిధి ఆంధ్ర శాఖకు కార్యదర్శిగా ఉన్న శ్రీరాములు గారు తన పదవికి పథ 16వ తేదీన రాజీనామా చేసి దీక్షకుపక్రమించారు అని మద్రాసులోని బులుసు సాంబమూర్తి ఇంటిలో ఆయన దీక్షను మొదలుపెట్టారని ,ఈ దీక్ష ఆంధ్రప్రదేశ్ కలకలం రేపినా, కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంలో మాత్రం చలనం రాలేదు. 1952 డిసెంబర్ 15న 58 రోజుల అకుంఠిత దీక్ష తర్వాత పొట్టి శ్రీరాములు అమరజీవయ్యారని ఆయన మృతి ఆంధ్రులు లో క్రోధాగ్ని రగిలించి హింసాత్మక ఆందోళనకు దారితీసింది. ప్రజల్లో అనూహ్యంగా వచ్చిన ఈ స్పందన గమనించిన నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా లోక్ సభలో 1952 డిసెంబర్ 19 19న ప్రకటించారు అని సూర్యప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ మురళీకృష్ణ ప్రభ త్రివేణి రేఖ దుర్గా జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కృత్తివెన్ను పి హెచ్ సి లో హెచ్ పి వి వ్యాక్సిన్లు....



**కృత్తివెన్ను,మార్చి 16 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నాడు 14 సంవత్సరాల దాటిన 38బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్లు ఇవ్వడం జరిగింది అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.సాయి సందీప్ , డా.మిధున తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ పి వి (హ్యూమన్ పాపిల్లోమావైరస్ ఇన్ఫెక్షన్) సంక్రమణను నివారిస్తుందని, ఈ వ్యాక్సిన్ సర్వైకల్ (గర్భాశయ ముఖద్వారం) క్యాన్సర్‌ను నివారించడానికి కీలకమైనదని డాక్టర్ తెలియజేశారు. ఇతర వ్యాక్సిన్ లాగా, హెచ్ పి వి వ్యాక్సిన్ సాధారణంగా తేలికపాటి దుష్ప్రభావాలను కలిగించవచ్చు; అయితే, అవి 2-3 రోజుల్లో వాటంతటికీ అవే తగ్గిపోతాయి అని తెలియజేశారు. ఇంజెక్షన్ స్థలంలో నొప్పి, ఎరుపు, వాపు; జ్వరం, అలసట, బలహీనత ఉండవచ్చు ఇవి 2-3 రోజుల్లో వాటంతటికీ అవే తగ్గిపోతాయన్నారు. ఈ వ్యాక్సిన్ బయట ధర 10 వేల రూపాయలు ఉంది కాని కేంద్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఈ వ్యాక్సిన్ ఇస్తుందని కాబట్టి ఈ సదవకాశాన్నీ 14 సంవత్సరాలు ఆడపిల్లలు ఉన్న వారందరు ఉపయోగించుకోవాలి డాక్టర్ సాయి సందీప్ కోరారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్స్, ఏ న్ ఎం లు, ఎమ్ ఎల్ హెచ్ పి లు ఆశాలు తల్లి తండ్రులు పాల్గొన్నారు.....

# రైతు కుటుంబ భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● రంగన్నగూడెం గ్రామంలో “రైతన్నా.. మీకోసం”



**హనుమాన్ జంక్షన్,మార్చి 16 (వార్తాప్రభ) :** వ్యవసాయ రంగంలో ప్రతికూల అంశాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు, రైతులను అప్రమత్తం చేయటానికి “రైతన్నా.. మీకోసం” వేదికగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ, దిశ నిర్దేశంతో, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరపు అచ్చెన్నాయుడు ఆదేశాలతో, గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు జరుగుచున్న “రైతన్నా.. మీకోసం” కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో వ్యవసాయాభివృద్ధికి ఊతమిచ్చే పంచసూత్రాలతోపాటు అగ్రిటెక్, డీప్ టెక్ ద్వారా రానున్న ఖరీఫ్ సీజన్లో సాగు విధానాలపై ప్రజా ప్రతినిదులు, వ్యవసాయశాఖ సిబ్బంది, నీటి సంఘాల ప్రతినిధులు కరపత్రాలు పంపిణీ చేస్తూ రైతులకు అవగాహన కల్పించారు.

# జి.కొండూరులో దోమల నివారణకై ప్రత్యేక చర్యలు

● సర్పంచ్ అరుణ, కార్యదర్శి బసవలింగేశ్వర రావు పర్యవేక్షణలో గ్రామంలో ఫాగింగ్





**జి.కొండూరు,మార్చి 16 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో దోమల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ మండల అరుణ, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో ఏటుకూరి బసవలింగేశ్వరరావు పర్యవేక్షణలో ఆదివారం సాయంత్రం గ్రామంలోని వీధులలో ఫాగింగ్ చేశారు.వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి



**పెడన,మార్చి 16 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరము నందు ఆంధ్ర రాష్ట్ర సృష్టికర్త అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు అమరజీవి పొట్టి శ్రీరాములు జాతీయ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు జల్లూరి రాంబాబు కార్యవర్గ సభ్యులు బోధినపల్లి శ్యాంప్రసాద్ వర్తక వాణిజ్యమండలి అధ్యక్షులు బొలిశెట్టి బాలరాజు ఆర్యవైశ్య ప్రముఖులు భవిరిశెట్టి నాగేశ్వరరావు జల్లూరి ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# జకాత్ (దానం) పంపిణీ



**తిరువూరు,మార్చి 16 (వార్తాప్రభ) :** నాల్గవ తరగతి ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీ తిరు వూరు అధ్యక్షులు మహమ్మద్ రఫీ రంజన్ మాసం పురస్క రించుకుని ముస్లిం మహిళల కు చీరలు, సేమియా దానం చేశారు. రంజాన్ పండు గను నూతన వస్త్రాలతో ప్రతి ముస్లిం కుటుంబం జరుపుకోవాలనే మహమ్మద్ ప్రవక్త ఆలోచనకు అనుగుణంగా ఈ చీరలు, సేమియా దానం (జకాత్) చేసినట్లు రఫీ పేర్కొన్నారు. జామియా మసీదు ప్రధాన పూజారి రజ్వీ, మసీ దు కమిటీ మాజీ ఉపాధ్య క్షులు షేక్ ఈసూబ్, ఎల్ఐసి ఏజెంట్ ఈసూబ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి



**తిరువూరు,మార్చి 16 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ,ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేసి ఆయన తన ప్రాణాలను తెలుగు ప్రజల కొరకు అర్పించిన గొప్ప త్యాగమూర్తి అని,ఆయన మరణం తో దేశం లోనే మొట్టమొదటి భాషాప్రయుక్త రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు జరిగినదని,భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడని,తెలుగు ప్రజలకొరకు ఆయనచేసిన త్యాగం గూర్చి తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు కీర్తిస్తూ, ఆయన ఈ దేశానికి,రాష్ట్రానికి,చేసిన సేవలను గూర్చి,అదేవిధంగా ముఖ్యంగా నేటి యువతరం అలాంటి మహోన్నతమైన నాయకులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుపుతూ ఆయన సేవలను కొనియాడినారు.ఈ కార్యక్రమంలో తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు కొత్తగుండ్ల గోపాలకృష్ణ, ఇజ్జాడ జగన్నాథం, పర్వతం రామారావు, కె ఎల్ రావు,చావుల రంగయ్య, కొంగల ఆదాం, గరికపాటి నరసింహారావు, దుగ్గిరాల జయరాజు తదితరులు పాల్గొనినారు.

# విచారణ జరపాల్సిందే!!

● యూజీడీ పనుల్లో భారీ అవినీతి ● సిండికేట్‌గా మారిన కాంట్రాక్టర్లు ● ఆర్సీసీ పైపుల బదులు మట్టి పైపులా ● బిల్లులు ఆపండి ● కలెక్టరేట్ ఏ.ఓ.కు వినతి ● 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 16 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం కార్పొరేషన్ పరిధిలో 13 కోట్ల 70 లక్షల రూపాయల ట్రాన్స్ ఫర్ డ్యూటీ ఫండ్స్‌తో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో భారీ అవినీతి జరిగిందని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని సిపిఐ 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లిలో జరిగిన ప్రజావాణిలో కలెక్టరేట్ ఏ.ఓ.కు వినతిపత్రం అందజేసిన ఆయన, కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి తక్కువ పర్సంటేజీతో పనులు దక్కించుకోవడంలో అధికారుల హస్తం ఉందని ఆరోపించారు. వర్క్ ఆర్డర్ ప్రకారం ఆర్సీసీ పైపులు వాడాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా మట్టి పైపులు వాడుతూ నాసిరకం పనులు చేస్తున్నారని మండిపడ్డారు. సి.డి.ఎం.ఏ. నిబంధనల ప్రకారం కార్మికుల జీతాలకు వాడాల్సిన నిధులను, కమిషన్ల కోసం యూజీడీ పనులకు మళ్లించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్వాలిటీ కంట్రోల్ విభాగంతో నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయించాలని, విజిలెన్స్ విచారణ పూర్తయ్యే వరకు కాంట్రాక్టర్ల బిల్లులను నిలిపివేయాలని ఆయన స్పష్టం చేశారు. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో న్యాయపరమైన పోరాటం చేస్తామని సూర్య హెచ్చరించారు.

# పేదల సొంతింటి కల సాకారం!!

● ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ ● సంక్షేమ పథకాలతో పేదల చెంతకు పాలన ● నిరుపేదలకు పక్కా గృహాల కల్పన లక్ష్యం ● రామగుండం మేయర్ మహంకాళి స్వామి





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 16 (వార్తాప్రభ ప్రతినిధి)** నిరుపేదలకు పక్కా గృహాల కల్పన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగిస్తున్నామని రామగుండం మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఈ మేరకు సోమవారం నగరంలోని 33వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత వైభవంగా శ్రీకారం చుట్టారు. 33వ డివిజన్ కార్పొరేటర్ మెరుగు భూలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో, లబ్ధిదారురాలు బూడిద స్వప్న ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..... నిరుపేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో నియోజకవర్గవ్యాప్తంగా పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం, ఇతర పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన, పారదర్శకంగా కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా తాము నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి నిర్ణయాల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సింగరేణిలో సెగలు పుట్టిస్తున్న 'ఏఐటీయూసీ' డిమాండ్లు!!

● యాజమాన్యానికి యూనియన్ లీడర్ల అల్టిమేటం ● రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ?50 వేల కోట్లు వెంటనే చెల్లించాలి ● హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలి ● 150/200 మస్టర్ల నిబంధనపై క్రమశిక్షణ చర్యలు వీడాలి ● ఆర్థిక భద్రత, వారసత్వ ఉద్యోగాలు, అభివృద్ధి బాట నెరవేర్చాలి ● "సేవ్ సింగరేణి" నినాదంతో 17న ధర్నా సక్సెస్ చేయాలని ఏఐటీయూసీ పిలుపు

**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 16 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి సంస్థను పరిరక్షించుకోవడమే లక్ష్యంగా, కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) తమ పోరాటాన్ని ఉధృతం చేసింది. రామగుండం రీజియన్-1 (ఆర్జిబి1) పరిధిలో యూనియన్ తరపున పలు కీలక డిమాండ్లతో కూడిన నిరసన ప్రచారాన్ని ప్రారంభించారు."సేవ్ సింగరేణి" అనే నినాదంతో కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం మరియు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రధాన డిమాండ్లు ఇవే!!యూనియన్ విడుదల చేసిన పోస్టర్లలో, ప్రకటనలో ప్రధానంగా ఈ క్రింది అంశాలను ప్రస్తావించారు.

**నిధుల విడుదల** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన సుమారు 50 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.

**ఉపాధి భద్రత** కొత్త బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించి, సంస్థ భవిష్యత్తును, ఉద్యోగ భద్రతను కాపాడాలి.

**కారుణ్య నియామకాలు** మెడికల్ బోర్డును పాత పద్ధతిలోనే నిర్వహించి, కార్మికుల పిల్లలకు త్వరితగతిన డిపెండెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

**వేతన సవరణ, అలవెన్సులు**కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి. అలాగే, పెర్క్స్ పైన ఇన్‌కమ్ ట్యాక్స్‌ను కోల్ ఇండియా మాదిరిగానే యాజమాన్యమే భరించాలి.

మౌలిక సదుపాయాలు ఆర్జీ-1ఏరియాలో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించాలి. సీబీఎస్ఈ సిలబస్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలి.ఆరోగ్య సదుపాయాలు హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి.




**గృహ నిర్మాణం** కార్మికుల సొంత ఇంటి కల సాకారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి.

**నియంతృత్వ పోకడలపై ధ్వజం** 150/200 మస్టర్ల నిబంధన పేరుతో కార్మికులపై తీసుకుంటున్న క్రమశిక్షణ చర్యలను రద్దు చేయాలని యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. అలాగే, వివాదాస్పదంగా మారిన ఎన్-1 (ఎన్ మైనస్ వన్) సర్క్యులర్‌ను రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని వారు స్పష్టం చేశారు.సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో, కార్మికులంతా ఐక్యంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని, సింగరేణి వ్యాప్తంగా 17న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ పిలుపునిచ్చింది.

# రైతు భరోసా నిధుల.... విడుదలలో జాప్యం వద్దు

**చేనుకు చేవ రైతుకు రొక్కం... రైతు భరోసా నిధులు**

**టిఆర్పిఎస్ ఆధ్వర్యంలో... 15వ విడత అన్నదాన కార్యక్రమం**



**జవహర్ నగర్, మార్చి 16: (వార్తా ప్రభ)**చేనుకు చేవ రైతుకు రొక్కం రైతు భరోసా నిధులేనని టిఆర్పిఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 22న రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రి రైతు భరోసా నిధుల విడుదల విషయంలో మాట తప్పారని, ఈసారి మాట తప్పక రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ఆమె కోరారు. తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం 15వ విడత రైతు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూడిసెంబర్ మాసంలో విడుదల కావలసిన రైతు భరోసా నిధులు మార్చి నెల వచ్చినా విడుదల కాకపోవడంతో సాగుకు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని మూడుసార్లు మాట ఇచ్చారని కానీ రైతు భరోసా నిధులు విడుదల కాలేదని తెలిపారు. వచ్చే బడ్జెట్లో రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున కేటాయించాలని భవాని కోరారు. అనంతరం తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అనేకమంది బాధితులు తమ సమస్యల పరిష్కారంకోసం వస్తుంటారని అటువంటి వారి కోసం ఎంతోకొంత సహకారం అందించాలని ఉద్దేశంతో ప్రతి సోమవారం తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం సుమారు 100 మందికి అన్నదానం అందిస్తున్నామని దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే మరి కొంతమందికి అన్నదానం అందిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దావత్ అరుణ్, అంబాల విష్ణు, మల్లేష్, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తన దృష్టికి తెస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరింప చేస్తా..!

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,మార్చి 16 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును,అభివృద్ధి చేసిన జిహెచ్ఎంసీ పార్కును మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు.కాలనీవాసుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంతో కాలనీలో ఆనంద వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో సీసీ రోడ్డును నిర్మించామని తెలిపారు.భవిష్యత్తులో కూడా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని,ఎమ్మెల్యే సహకారంతో అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకళ, సురభి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్,కోదండరావు, సందయ్య నగర్ అధ్యక్షుడు బస్వరాజ్, వెంకట ప్రసాద్, ఈశ్వర స్వరూప్,రమణ కుమార్, సుధా,యూత్ ప్రెసిడెంట్ పూజిత్ సాయి, జైరామ్ ప్రసాద్,జితేందర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి సోదర భావానికి ప్రతీక... రంజాన్ పర్వదినం.

**పేదల సంక్షేమానికి.... ప్రభుత్వం పెద్దపీట.**

**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు... తోటకూర వజ్రేష్ యాదవ్.**



**జవహర్ నగర్, మార్చి 16: (వార్తా ప్రభ)**శాంతి సోదర భావం సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్ పర్వదినం అని, సేవా నిరతికి, పరోపకారానికి రంజాన్ మాసం ఉన్నతమైనదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ నైస్ గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు" రంజాన్ తోఫా" పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని సర్వ మానవ శ్రేయస్సుయే రంజాన్ పర్వదిన సందేశమని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ కానుక గా తోఫా కార్యక్రమం నిర్వహించడం ముదాబావమన్నారు. రంజాన్ పర్వదినం శాంతి సోదర భావానికి సేవాభావానికి ప్రతీక అని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉండి సంక్షేమంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో నిలబడడం సంతోషమన్నారు. అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, వేణు, సతీష్ గౌడ్, మహమ్మద్ ఫారూఖ్, పాషా మియా, కాలేశా, యూసుఫ్ పఠాన్, ఉమర్, అనంతలక్ష్మి, చింత విజయ, సునీత, రజిత గోపాల్, లత, సునీత, ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యుద్ధం వద్దు.. యూనిటీ ముద్దు!!







యుద్ధం అంటే మరణ హోమం,
ప్రగతికి అది పెద్ద శాపం.
ఆధిపత్యపు ఆకలి తీరదు ఎన్నటికీ,
అశాంతి మిగులుతుంది లోకానికి తరతరాలకి!!
యుద్ధం వద్దు.. యూనిటీ ముద్దు
ఈ నినాదం గుండెల్లో నింపుకుందాం.. ఇది సాటిలేని విందు!
గెలుపు కోసం బాంబులు వేయడం కాదు,
ప్రేమతో మనసులు గెలవడం గొప్పతనం!!
అందరం కలిసి ఉందాం అన్నదమ్ములుగా,
జీవిద్దాం ఈ భూమిపై ఒకే కుటుంబంలా.
దేశాల మధ్య సరిహద్దులు గీతలు మాత్రమే,
మానవత్వం మర్చిపోతే మనిషికి విలువేముంది!!
ఒక దేశం చిన్నాభిన్నమై కూలిపోతే,
లోకం పదేళ్లు వెనక్కి వెళ్తుంది నిజంగానే.
అభివృద్ధి ఆగిపోతుంది, ఆశలు ఆవిరవుతాయి,
పసిపాపల కళ్లలో కన్నీళ్లు మిగులుతాయి!!
అధికారం కోసం పాకులాడటం ఆపుదాం,
ప్రపంచ శాంతి కోసం అడుగులు వేద్దాం.
ఆయుధాలు వదిలి అలింగనం చేసుకుందాం,
ద్వేషం వదిలి స్నేహహస్తం అందిద్దాం!!
శాంతి ఉన్నచోటే సంపద పెరుగుతుంది,
ఐకమత్యంతోనే లోకం వర్ధిల్లుతుంది.
విద్వేషపు జ్వాలలు ఆర్పేద్దాం రండి,
సమైక్య భారతాన్ని, ప్రపంచాన్ని నిర్మిద్దాం పదండి!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# వార్తా ప్రభ హైదరాబాద్

## ముస్లింలకు తోఫా పంపిణీ





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, కార్పొరేషన్ పరిధిలోని రంజాన్ ఉపవాస దీక్ష చేస్తున్నముస్లిం సోదర సోదరీమణులకు సోమవారం తాండ్ర నారాయణరావు (టిఎన్ఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చి రెడ్డి 21వ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి చేతుల మీదుగా తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ముస్లింల పెద్ద ప్రముఖ డాక్టర్ అనీష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తూ నిరుపేదల ఆదుకోవాలని అన్నారు టిఎన్ఆర్ ట్రస్ట్ కాంగ్రెస్ నాయకులు లింగం. పిచ్చిరెడ్డి కీ ముస్లింల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తాండ్ర నాగబాబు ఇనుగంటి రాము తాండ్ర బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ క్రీడలకు ఎన్టీపీసీ ఊతం!!

● 21 పాఠశాలల విద్యార్థులతో మెగా స్పోర్ట్స్ ఈవెంట్
● మైదానంలో గ్రామీణ యువ కిశోరాల జోరు
● వాలీబాల్, ఖో-ఖో పోటీల్లో దుమ్మురేపుతున్న స్టూడెంట్స్ ● నైపుణ్యాన్ని వెలికితీసే వేదిక ఇది క్రీడలతోనే సమగ్ర వికాసం ● ఎన్టీపీసీ జిఎం ముకుల్ రాయ్






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 16 (వార్తాప్రభ ప్రతినిధి)** క్రీడా స్ఫూర్తిని పెంపొందించే దిశగా ఎన్టీపీసీ సిఎస్ఆర్ అడుగులు వేస్తున్నట్లు జిఎం ముకుల్ రాయ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం రామగుండం, కమన్‌పూర్, అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ఎన్టీపీసీ సీఎస్ఆర్ విభాగం గ్రామీణ క్రీడల పోటీలను ఘనంగా ప్రారంభించింది. ఈ క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, శారీరక దృఢత్వం, సమగ్ర అభివృద్ధిని సాధించడమే ప్రధాన లక్ష్యమని సంస్థ వెల్లడించింది. మొత్తం నాలుగు మండలాల నుండి 21 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటుండగా, ప్రధానంగా వాలీబాల్, ఖో-ఖో పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు ఎన్టీపీసీ తెలంగాణ జనరల్ మేనేజర్ ముకుల్ రాయ్, హెచ్ఆర్ హెడ్ బిజోయ్ కుమార్ సిక్దర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రవీణ్ కె.చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, ఎన్టీపీసీ సీఎస్ఆర్ బృందం, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో ఈ వేడుక కన్నుల పండువగా సాగింది. విద్య, క్రీడల ద్వారా యువత సాధికారతకు, సమాజ అభివృద్ధికి ఎన్టీపీసీ నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి, వారిని ప్రోత్సహించడానికి ఈ క్రీడా కూడలి ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఎడిటోరియల్

## నువ్వా-నేనా.. మంత్రులకే లోకల్ పరీక్ష .. !

స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతను సీఎం చంద్రబాబు నేరుగా మంత్రుల చేతుల్లో పెట్టారు. వారికే బాధ్యతలు అప్పగిస్తున్నట్టుగా తేల్చేశారు. ఏప్రిల్ రెండో తేదీ నాటికి పంచాయతీలకు గడువు ముగుస్తుంది. దీంతో వాటికి ఎన్నికల నిర్వహించాలి. అయితే ప్రస్తుతం ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్టు ప్రభుత్వం అధికారికంగానే ప్రకటించింది. పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి అయ్యేందుకు మరో రెండు మూడు మాసాల గడువు ఉన్న నేపథ్యంలో అప్పటివరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించి.. అభివృద్ధికి అడ్డు లేకుండా కార్యక్రమాలు పూర్తి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచనగా ఉంది. సెప్టెంబర్ నాటికి మున్సిపల్ ఎన్నికలు కూడా వచ్చేందుకు అవకాశం ఏర్పడింది. సెప్టెంబర్ నుంచి మున్సిపల్ ఎన్నికలు కూడా జరిగేందుకు అవకాశం ఉంది. దీంతో మున్సిపాలిటీల్లో కూడా కూటమి పార్టీలు గెలుపు గుర్రం ఎక్కాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన. అంతేకాదు వీటిని ప్రతిష్టాత్మకంగా కూడా ఆయన తీసుకుంటున్నారు. బలమైన కూటమి పార్టీలకు ఎన్నికలు ప్రతిష్టాత్మకమైనవని కూడా ఆయన భావిస్తున్నారు. ఎన్నికలు సహా విజయం దక్కించుకునే బాధ్యతలను ఆయన మంత్రులకే అప్పగించారు. కానీ వాస్తవ పరిస్థితిని గమనిస్తే జిల్లా స్థాయిలో మంత్రుల పరిస్థితి కొంత ఇబ్బందికరంగానే ఉంది. ఇన్చార్జి మంత్రులుగా ఉన్నటువంటి వారికి స్థానికంగా నాయకులతో కలివిడి లేకపోవడం, మంత్రులు చెప్పిన మాటలను వినిపించుకోకపోవడం వంటివి తరచుగా వివాదానికి దారితీస్తున్నాయి. ముఖ్యంగా ఎమ్మెల్యేలకు మంత్రులకు మధ్య కూడా గ్యాప్ నడుస్తుంది. కర్నూలు, అనంతపురం, విజయనగరం, విశాఖపట్నం అదేవిధంగా తూర్పుగోదావరి జిల్లాల్లోనూ ఇన్చార్జి మంత్రులకు స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలకు మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ వివాదాలను పరిష్కరించేందుకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ ఆ కమిటీ కూడా ఎక్కడా పని చేస్తున్నట్టుగా కనిపించడం లేదు. ఈ వివాదాలను ఇలా పెట్టుకుని స్థానిక సంస్థల్లో మళ్ళీ మంత్రులకు బాధ్యతలు అప్పగించడం ద్వారా ఏ మేరకు వారు పుంజుకుంటారు.. ఏ మేరకు పార్టీని ముందుకు తీసుకువెళ్తారు.. కూటమి పార్టీలను ఏ విధంగా విజయం దక్కించుకునేలా చేస్తారు అన్నది ఆసక్తిగా మారింది. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మంత్రులకు బాధ్యతలు అప్పగించిన చంద్రబాబు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేయడంతో పాటు నాయకులను ముందుకు నడిపించడం వంటి కీలక బాధ్యతలను కూడా వారికి అప్పగించారు. దీంతో ఏ మేరకు వారు సక్సెస్ చేస్తారు అనేది చూడాలి. మరోవైపు వైసీపీ కూడా వ్యూహాత్మకంగానే అడుగులు వేసేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో చర్చకు పెట్టేలాగా క్షేత్రస్థాయిలో కమిటీలను నియమించనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై త్వరలోనే జగన్ నిర్ణయం తీసుకుంటారని కూడా అంటున్నాయి. ఈ క్రమంలో ఇటు మంత్రులు అటు వైసిపి నాయకులు ఏ విధంగా పరస్పరం రాజకీయాలని ఎదుర్కొంటారు. ప్రజల్లో ఏవిధంగా సానుభూతిని సొంతం చేసుకుంటారు అనేది చూడాలి.

### అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా సోమవారం పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.....అమర జీవి పొట్టి శ్రీరాములు గారి త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని, ఆయన చేసిన నిరాహార దీక్ష ప్రజాస్వామ్య చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా గుర్తించబడిందని,వారి త్యాగస్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో శాంతి, ఐక్యత మరియు ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### పాడి వీధిలో కొత్త రైలింగ్ కి పూజా కార్యక్రమాలు





**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 53వ డివిజన్ పరిధిలోని జండా చెట్టు వద్ద నుండి పాడి వీధి వరకు ఉన్న మెయిన్ అవుట్ ఫాల్ డ్రైన్ కు ఇరు వైపులా ఉన్న రైలింగ్ పాడై,ప్రమాద భరితంగా ఉండుట వలన, కొత్త రైలింగ్ యేర్పాటు చేయటానికి సుమారు 11 లక్షల రూపాయల వ్యయంతో సోమవారం53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు పూజా కార్యక్రమాలు నిర్వహించిపనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ భాషా, కరీముల్లా, కోకా శేఖర్ తదితరులు పాల్గొని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి..

- బ్లాక్ మార్కెట్ ను ప్రోత్సహిస్తున్న గ్యాస్ ఏజెన్సీ లపై కఠిన చర్యలు చేపట్టాలి...
- సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు




**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమెరికా – ఇరాన్ యుద్ధం సాకుగా చూపుతూ దేశ ప్రజలపై మోదీ ప్రభుత్వం గ్యాస్ యుద్ధం ప్రకటించిందని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబువిమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై రూ.60, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ పై రూ.115 రూపాయలు భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ ఆదివారం సిపిఎం పశ్చిమ నగర శాఖ ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల సెంటర్ కూడలి వద్ద వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఖాళీ గ్యాస్ సిలిండర్లు, మహిళలపై గ్యాస్ భారాలను మోపుతూ చిత్రించిన ప్లకార్డులతో ఆ పార్టీ నేతలు కేంద్రంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు . నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ కలసి ఇరాన్ పై మారణ హోమం చేస్తుంటే ఆ యుద్ధాన్ని ఆపాల్సిన మోదీ ప్రభుత్వం నోరు మెదపకపోవడం సిగ్గుచేటంటూ మండిపడ్డారు.పైగా యుద్ధం సాకుగా చూపుతూ మోదీ సర్కార్ దేశ ప్రజలపై డొమెస్టిక్, కమర్షియల్ గ్యాస్ ధరలను పెంపు చేశారంట ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ భారాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేద సామాన్య వర్గాల పై గ్యాస్ సిలిండర్ల ధర పెరుగుదల ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపుతుందని అసహనం వ్యక్తం చేశారు. మధ్య ప్రాచ్య యుద్ధం కారణంగా దేశంలో గ్యాస్ చమురు కొరత ఏర్పడే ప్రసక్తి లేదని కేంద్రం ఇంధన మంత్రిత్వ శాఖ పేర్కొన్న, ఏడు రోజులకే క్షేత్రస్థాయిలో డొమెస్టిక్, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు సరఫరా లో తీవ్ర కొరత ఏర్పడిందన్నారు. గ్యాస్ కొరత నేపథ్యంలో గ్యాస్ బుకింగ్ కు పట్టణాలలో 25 రోజులు, పల్లెల్లో 45 రోజులకు గడువు విధిస్తూ ప్రకటన విడుదల చేసిన క్రమంలో నగరంలోని పలు గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ సిలిండర్లను బ్లాక్ చేసి అధిక ధరలకు బ్లాక్ మార్కెట్ లో అమ్మి సొమ్ము చేసుకునేందుకు తలుపులు తెరిచాయని ఆరోపించారు. ఇక విద్యాధరపురం హేమ గ్యాస్ కంపెనీ అక్రమాలకు పాల్పడుతూ తన గ్యాస్ వినియోగదారులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తుందని విమర్శించారు. ఖాతాదారులు తమ గ్యాస్ సిలిండర్లను బుక్ చేయకపోయినా వారి పేరిట ఓటీపీలు రావడం తీరా ఖాతాదారులు గ్యాస్ ఏజెన్సీ ని సంప్రదించి గ్యాస్ సిలిండర్ తీసుకునేందుకు వెళ్లగా, గ్యాస్ సిలిండర్ తీసుకున్నట్టు ఆన్లైన్లో నమోదు అయిందని పేర్కొనడం చర్చనీయాంసంగా మారిందన్నారు . అక్రమాలకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీ లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఐద్వా నగర ఉపాధ్యక్షురాలు కే శేషమణి మాట్లాడుతూ వంటగ్యాస్ ధరల పెరుగుదలతో పేద, సామాన్యుల నడ్డి విరిచినట్లు అయిందన్నారు. కార్పోరేట్ శక్తులకు కోట్లాది రూపాయలు రుణమాఫీలు,రాయితీలు ప్రకటించే కేంద్ర ప్రభుత్వం పేదలపై గ్యాస్ భారాలు మోపడం దారుణమని ధ్వజమెత్తారు. నిరసన కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు కే సూరి బాబు, ఇవి నారాయణ యు వి రామరాజు జి వెంకట్రావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు






**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షల మొదటి రోజు విద్యార్థులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నగర ట్రాఫిక్ ఏసిపీలు వంశీధర్ గౌడ్, రామచంద్రరావు, ట్రాఫిక్ సిఐలు, ఎస్ఐలు , ట్రాఫిక్ సిబ్బందితో కలిసి పటిష్టమైన ట్రాఫిక్ ఏర్పాట్లు చేసినట్లు ట్రాఫిక్ డీసీపీ శ్రీమతి షరీర్ బేగం తెలిపారు.దీన్ననుసరించి పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేసి, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ సిబ్బంది చర్యలు చేపట్టారు. పరీక్ష ముగించుకుని విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా నగరంలో ఎక్కడా ట్రాఫిక్ రద్దీ లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.మొదటి రోజు నగరంలో ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బంది కలగలేదని, ప్రజలు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ పోలీసుల ఏర్పాట్లపై ప్రజలు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నగరపాలక సంస్థ నిర్లక్ష్యంతో ఎందుకు కొరగాకుండా పోతున్న నగర పాలక సంస్థ ఆస్తులు మౌలిక వసతులు కల్పించడం లో నిర్లక్షం వహిస్తున్న కార్పొరేషన్ అధికారులు...

పంచాదార్ల దుర్గాంబ




**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగర పాలక సంస్థ పర్యవేక్షణ లోపంతో నిరుపయోగంగా మారిన విద్యాధరపురం లేబర్ కాలనీ కల్యాణమండపం మరమత్తులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే విద్యాధరపురం హిందూ స్మశానవాటిక నిర్వహణ లోపంతో పిచ్చి చెట్లు అస్తవ్యస్తముగా పెరిగి పాములకు ఆవాసంగా మారి ప్రజలు బయాందోళనలలో వారి కార్యక్రమాలు నిర్వహిచుకొంటున్నారని సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికై సోమవారం ఉదయం నగర పాలక సంస్థ కమిషనర్ కి సిపిఐ ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా దుర్గాంబ మాట్లాడుతూ నగర పాలక సంస్థ నందు కమ్యూనిస్టులు పాలక పక్షంగా ఉన్న సమయంలో ఆనాటి కార్పొరేటర్ జి.కోటేశ్వరరావు చొరవతో విద్యాధరపురం లేబర్ కాలనీ ప్రాంతంలో స్థానిక పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఉద్దేశించి సుమారు 32 లక్షల వ్యయంతో నిర్మించిన కల్యాణమండప నిర్వహణ లోపంతో పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకొని ప్రజలకు అందుబాటులకి లేకుండా పోయిందని నగర పాలక సంస్థ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేసారు.అదేవిధముగా వన్ టౌన్ మరియు గట్టు వెనుక ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న విద్యాధరపురం హిందూ శ్మశానవాటిక సరైన నిర్వహణ లేక పిచ్చి మొక్కలు, చెత్త చెదారంతో పాములు, తేళ్ల సంచారంతో నిత్యం దహన సంస్కారాలకు వచ్చే ప్రజలు ఏ క్షణం ఏమి జరుగుతుందో అన్న భయాందోళనలతో కార్యక్రమాలు నిర్వహించే పరిస్థితి ఉందని అన్నారు. అలాగే దహన సంస్కారాలు వినియోగించే ఇనుప గ్రిల్స్ తుప్పు పట్టి పూర్తిగా ధ్వంసమై దహన సంస్కారాలకు అనువుగా లేని పరిస్థితి వుందని వెంటనే అధికారులు స్పందించి హిందూ శ్మశానవాటిక నందు మరమత్తులు మరియు వసతుల కల్పనపై ద్రుష్టి పెట్టాలని నగర పాలక కమిషనర్ కి విజ్ఞప్తి చేయగా కమిషనర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగిన చర్యలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు ఎర్రసాని జోసఫ్, అంజూరి సూరిబాబు, గురజాల కొండల రావు, పడాల తవుడమ్మ, పి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులకు విరివిగా విరాళాలు ఇవ్వడం ద్వారా ప్రజా పోరాటాలను మరింత బలోపేతం చేయండి!



**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ శ్రేణులను ప్రజల ఆదరిస్తూ ఆర్థికంగా ప్రోత్సహిస్తూ అండగా ఉండాలని అభ్యుదయ కళాకారుడు ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు ముదిలి సంజీవి అభిప్రాయ పడ్డారు. సోమవారం సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య నేతృత్వంలో స్థానిక 50వ డివిజన్ నాయకులు పార్టీ నిధి సమీకరణలో బాగంగా డివిజన్ లో విస్తృతంగా పర్యటించడం జరిగింది. ఇందులో భాగంగా స్థానికంగా ఉంటున్న ప్రముఖ కళాకారుడు ముదిలి సంజీవి ని కలువగా సంజీవి వారిని సాధారణంగా ఆహ్వానిస్తూ స్థానిక పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకొని వారితో కాసేపు ముచ్చటించి స్థానిక డివిజన్ నాయకత్వానికి తన వంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సంజీవి మాట్లాడుతూ నేటి రాజకీయాలు దోచుకో, దాచుకో అన్న చందంగా తయారైన తరుణంలో కూడా నేటికి వారు నమ్మిన సమసమాజ సిద్ధాంతానికి కట్టుబడి నిరంతరం పేద ప్రజల పక్షాన వారి సంక్షేమానికి, అభివృద్ధికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా పని చేసే కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు తగ్గిఉండవచ్చు కానీ ప్రజల్లో మాత్రం వారిపై అంతులేని ఆదరణ ఉందని అన్నారు. అటువంటి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రోత్సాహం అందించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్యదర్శి మోకా దుర్గారావు, ఎన్.సూర్యనారాయణ రాజు, వి.వెంకటరమణ, సయ్యద్ హకీమ్, కర్రి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి కాలనీ లో దోమల నియంత్రణ చర్యలు

బుడమేరు కాలువలో గుర్రపు డెక్కాకు తొలిగింపు



**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ రూరల్ ప్రాంతంలో ఉన్న జక్కంపూడి కాలనీ ప్రజలకు దోమల బెడద నియంత్రణ చర్యలు వి ఎమ్ సి అధికారులు చేపట్టారు. బుడమేరు కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కాకు ని సోమవారం తొలిగింపు చర్యలు చేపట్టారు. రాను రాను విస్తరిస్తున్న గుర్రపు డెక్కాకుతో దోమల అభివృద్ధి చెందుతుండగా కనీస సామాజిక బాధ్యత లేని స్థానికులు చెత్తా చెదారం కాలువలో వేయడంతో దోమల నియంత్రణ చర్యలు మున్సిపల్ కార్పోరేషన్ పారిశుద్ధ్య కార్మికులకు సవాలు గా మారాయి ఈ నేపథ్యంలోవిజయవాడ మున్సిపల్ కమీషనర్ ఆదేశాలమేరకు జక్కంపూడి కాలనీలో దోమల నియంత్రణ చర్యలు చేపట్టారు. బుడమేరు కాలువ యందు గుర్రపుడెక్క చేరి దోమలు కుట్టి ప్రజలు అనారోగ్య పాలు అవుతున్నారని వెంటనే స్పందించిన కాలనీ శానిటరీ ఇన్స్పెక్టర్ భైరమ్ రామకోటయ్య , మలేరియా సూపర్ వైజర్ కొండూరు గోపాలకృష్ణ, ఆధ్వర్యంలో మిషన్ లాంగ్ అర్మ్ ద్వారా గుర్రపు డెక్కను తొలగింపు చర్యలు చేపట్టారు. దాంతో పాటుగా కాలువలో ఎమ్ ఎల్ ఆయిల్ బాల్స్ ను వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సోషల్ వర్కర్ డి రాము శానిటరి మస్త్రిలు సి హెచ్. వెంకటరావు, జి ఎమ్ గోకుల్ మలేరియా సిబ్బంది, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల బాలికలకు సంస్కృతి సాంప్రదాయాలు మంచి అలవాట్లు నేర్పాలి

బాలవికాస్ జిల్లా కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి :



**చెరుకుపల్లి మండలం మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన దేవాలయాల్లో సమరసత బాలవికాస్ కేంద్రాల మాతాజీలకు ఒకరోజు శిక్షణ తరగతి నగరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జరిగింది. ఈ సందర్భంగా సీతాపతి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలో చిన్నప్పుడు నుండే దేవుని యెడల భక్తి పెద్దలు ఎడల గౌరవం పెంపొందించుతూ ఆటపాటల ద్వారా చిన్నారులలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా చదువు నేర్పుతూ సంస్కృతి సాంప్రదాయాలు మంచి అలవాట్లు నేర్పించాలి అన్నారు. ఏప్రిల్ నెలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తూ బాల వికాస్ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ,జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు చింతల మురళీకృష్ణ, యల్లావుల అంకమ్మరావు అన్ని బాలవికాస్ కేంద్రాల మాతాజీ లు కటికాల భార్గవి, బెడిద శ్రీదేవి, జయంపు కమల, వేల్పూరి మాధవి సైకం నిర్మల జ్యోతి ఎం నాగలక్ష్మి పాల్గొన్నారు .

## పొట్టి శ్రీరాములు గారికి ఘనంగా నివాళు లర్పించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా నందిగామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నందిగామలోని పార్టీ కార్యాలయం వద్ద పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘనంగా నివాళు లార్పించారు. ఈ కార్యక్రమంలో మాజి మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు , నందిగామ వైసీపీ ఇంచార్జ్ మాజి ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహనరావు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఆకాంక్షతో పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష మరియు ఆయన అత్యున్నత ప్రాణత్యాగం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఆయన బలిదానం వల్లనే నేడు మనం ఒక ప్రత్యేక గుర్తింపుతో ఉన్నామని గుర్తు చేశారు.?ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధకుడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని వెలంపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు నిస్వార్థ సేవను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల కోసం నిరంతరం శ్రమించాలని ఆయన కోరారు.

## మన్నె జయకుమార్ జ్ఞాపకార్థం ప్రేమవిందు



**ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మార్చి 16(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మన్నెశ్రీ – ఋషమ్మ దంపతుల రెండో కుమారుడు ఎంఆర్పీఎస్ మాజీ నాయకులు స్వర్గీయ మన్నె జయకుమార్ జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధుల డే కేర్ సెంటర్ నందు నిరుపేదలైన వారికి అన్నదానం జరిగింది. మన్నె శాంతికుమార్ ఆర్థిక సహాయంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, కార్యదర్శి మట్ట అన్నామణి, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి నిలువెత్తు ప్రతిమ పొట్టి శ్రీరాములు

### విజయవాడ పార్లమెంటరీ టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం

**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** త్యాగానికి నిలువెత్తు ప్రతిమ పొట్టి శ్రీరాములు అని పలువురు వక్తలు కొనియాడారు. విజయవాడ గురునానక్ కాలనీలోని పార్లమెంటరీ టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉడా మాజీ ఛైర్మన్ తూమాటి ప్రేమ్‌నాథ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, ఏపీ బిల్డింగ్ అధర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ బోర్డు కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, నగర పాలక సంస్థ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాధం, కామా దేవరాజ్, టీ ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, టిడిపి జిల్లా కార్యదర్శి పిళ్లా శ్రీనివాస్ , సీనియర్ నాయకులు వి.నర్సింహాచౌదరి తదితరులు ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు మాట్లాడుతూ...నిజమైన త్యాగనిరతికి





ప్రతి రూపం పొట్టి శ్రీరాములు అని, 1952లో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాటి ప్రభుత్వం పై పోరాటం చేసి 58 రోజులు ఆమరణ దీక్ష చేపట్టి తన ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఘన మైన నివాళి అర్పిస్తోందన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో 58 అడుగుల ఎత్తు గల పొట్టి శ్రీరాములు కాంశ్య విగ్రహంను ఆవిష్కరించి అమరజీవికి ఘన కీర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందించి చరిత్ర సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర నాయకులు సోలంకి రాజు, మైనార్టీ సెల్ నాయకులు అబీబ్ హుస్సేన్, బిసీ నాయకులు పట్నాల హరిబాబు, రాష్ట్ర ఆర్యకటిక బిసి సాధికారిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భక్తవత్సలం, టిడిపి నాయకులు చంద్రశేఖర్, మాధవ్, ఎ దుర్గాప్రసాద్, కె వి నరసింహారావు, ఉప్పులూరి శివాజీ, మహిళా నాయకులు శానంపూడి వెంకటలక్ష్మీ, వీరమాచినేని అరుణ తదితరులు పాల్గొన్నారు.

## హోటల్స్ కు ఎల్పిజి గ్యాస్ సరఫరా పై సంయుక్త కలెక్టర్ కు వినతి పత్రం.



**మచిలీపట్నం మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి):** మచిలీపట్నం పట్టణంలోని హోటళ్లు ఎదుర్కొంటున్న కమర్షియల్ ఎల్పిజి గ్యాస్ కొరత సమస్యపై మచిలీపట్నం హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం మీకోసం లో వినతిపత్రాన్ని ఇచ్చారు. జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ ఇతర అధికారిక కార్యక్రమాలలో బిజీగా ఉండటంతో, అసోసియేషన్ సభ్యులు తమ వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ప్రస్తుతం ఉన్న కమర్షియల్ ఎల్పిజి సిలిండర్ల కొరత వల్ల హోటల్ వ్యాపారం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని వివరించారు. జాయింట్ కలెక్టర్ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హోటల్ ఓనర్స్ అసోసియేషన్ తరపున ప్రభుత్వం ఈ సమస్యపై సానుకూల నిర్ణయం తీసుకొని హోటల్ వ్యాపారానికి అవసరమైన కమర్షియల్ ఎల్పిజి సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. హోటల్ పరిశ్రమ ద్వారా అనేక మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, అలాగే ప్రజలకు ప్రతిరోజూ సేవలు అందిస్తున్నందున ఈ సమస్యకు త్వరగా పరిష్కారం లభించాలని అసోసియేషన్ సభ్యులు కోరారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కి ఘన నివాళులు

**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష భారత చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిందన్నారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం తెలుగు ప్రజల ఐక్యతకు మరియు రాష్ట్ర నిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. పొట్టి శ్రీరాములు చూపిన త్యాగం, నిబద్ధత మరియు ప్రజాసేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. యువత పొట్టి శ్రీరాములు జీవితాన్ని తెలుసుకొని సమాజానికి సేవ చేయాలనే స్ఫూర్తిని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్



ఎ.రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణ మూర్తి, డెప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, యస్ ఈ (వర్క్స్) చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస్, గోపాలకృష్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు, వి ఏ ఎస్ డాక్టర్ డి.హరీష్, మేనేజర్ ప్రభావతి సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాన్ని అర్పించిన త్యాగశీలి- జిల్లా కలెక్టర్





**మచిలీపట్నం మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి):** అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాన్ని అర్పించిన త్యాగశీలి అని, ఆయన త్యాగం, పట్టుదల నేటి తరానికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తదితరులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరావతిలో 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్ కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించిన ప్రత్యక్ష కార్యక్రమాన్ని వారు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో, ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. గాంధేయవాది అయిన ఆయనలోని పట్టుదల, త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ తెలుగు వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కోరుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణత్యాగం చేయడంతో దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి సముచిత స్థానాన్ని కల్పించిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మామిడి మురళి, ప్రత్యేక అధికారి నిత్యానంద్, కూటమి నాయకులు కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య) తదితరులు పాల్గొన్నారు.

## "రాగాల" కు "డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్"నేషనల్ అవార్డు ప్రదానం

### తిరుపతిలో ఘనంగా పురస్కార ప్రదానోత్సవం.

### బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుల చేతుల మీదుగా అవార్డు స్వీకరణ. మహా ఎమ్మార్పీఎస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు.



**తిరుపతి, మార్చి 16, (వార్తాప్రభ)** : మహా ఎమ్మార్పీఎస్ మీడియా ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్ మాదిగ కు ప్రతిష్ఠాత్మకమైన 'డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేషనల్ అవార్డు-2025' లభించింది. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆనంద్ కుమార్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

**జాతీయ అధ్యక్షుల చేతుల మీదుగా పురస్కారం** బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ఆనంద్ కుమార్ చేసిన సామాజిక సేవలను గుర్తిస్తూ ఈ జాతీయ అవార్డును అందజేశారు. మీడియా రంగం ద్వారా బహుజన గళాన్ని వినిపించడంలో ఆనంద్ కుమార్ చూపుతున్న ప్రతిభకు ఈ అవార్డు దక్కిందని అకాడమీ ప్రతినిధులు కొనియాడారు.

**కృతజ్ఞతలు తెలిపిన ఆనంద్ కుమార్** అవార్డు అందుకున్న అనంతరం రాగాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. ఈ జాతీయ స్థాయి పురస్కారానికి తన పేరును సిఫార్సు చేసిన మహా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో సామాజిక అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణ పరిమితి రూ. 5 లక్షలకు పెంపు

### -లోకసభ లో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి సమాధానం



**విజయవాడ పశ్చిమమార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ కిసాన్ క్రెడిట్ కార్డు (కె సి సి )ద్వారా స్వల్పకాలిక వ్యవసాయ రుణ పరిమితిని రూ.3లక్షల నుంచి రూ. 5లక్షలకు పెంపుదల చేస్తూ 2025-26 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖా సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా జారీ చేయబడిన కిసాన్ క్రెడిట్ కార్డుల సంఖ్య, జిల్లాల వారీగా మరియు సంవత్సరాల వారీగా గత ఐదేళ్లలో రైతులు పొందిన రుణాల వివరాలు, చెల్లింపులు, కిసాన్ క్రెడిట్ కార్డ్ కింద రుణ పరిమితిని పెంచే ప్రణాళికలు తదితర వివరాలు కోరుతూ ... విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్ సభలో సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. 2022 - 23 వార్షిక సంవత్సరం నుంచి వివరాలను లిఖిత పూర్వకంగా తెలిపిన మంత్రి సంబంధిత డేటాలో 2024-25 వార్షిక సంవత్సరానికి ఆంధ్ర ప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో మొత్తంగా 66,37,482 కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు ఉన్నట్లు తెలిపారు. ఆయా ఖాతాల ద్వారా రూ. 84522 కోట్ల మేర రుణాలను అందించడం జరిగిందన్నారు. అత్యధికంగా అనంతపురం జిల్లాలో 6,73,570 కార్డులు(ఖాతాలు) ఉండగా వాటి ద్వారా రూ.10134 కోట్ల మేర రుణాల రూపంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో 1,94154 ఖాతాలు ఉండగా రూ.1677 కోట్ల మేర రుణాలను అందించడం జరిగిందని వివరించారు. సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి రూ.69420.99 కోట్లు రుణాలను 2024-25 ఏడాదికి విడుదల చేయగా అదే ఏడాది ప్రాంప్ట్ రీపేమెంట్ ఇన్సెంటివ్ కింద రూ.595.38 కోట్ల మేర చెల్లింపులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎసఎల్‌బీసీ), ఆంధ్రప్రదేశ్ ప్రరభుత్వ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా కిసాన్ క్రెడిట్ కార్డులు (కెసీసీ) జారీ చేయబడిన సంఖ్య , రుణాలు పంపిణీ చేయబడిన మొత్తం వివరాలు , కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా తీసుకున్న రుణాల వివరాలు తెలియజేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

## అక్షర హితోక్తులు



పరిధులు గీసుకోకు
ప్రగతిని చెరుపుకోకు
ప్రేమలు తరిగిపోయి
ఎండమావి కాబోకు
విలువలను కోల్పోకు
బంధాలు తెంచుకోకు
కలహాలు పెట్టుకుని
అశాంతికి గురికాకు
వృధాగా ఉండబోకు
బద్ధకాన్ని చూపకు
వ్యర్థమైన పనులతో
నీచంగా బ్రతుకకు
పెద్దలను ఎదురించకు
బాధలకు గురిచేయకు
సహనానికి దూరమై
ప్రగతికి దూరమవ్వకు

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## చలివేంద్రం ప్రారంభించిన సంయుక్త కలెక్టర్ నవీన్.




**మచిలీపట్నం మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేసవి ఎండలు తీవ్రతరం అవుతున్న దృష్ట్యా ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున ఏర్పాటు చేసిన చలివేమంచినీటి చలివేంద్రాన్ని సంయుక్త కలెక్టర్ ప్రారంభించారు. వివిధ రకాల పనుల నిమిత్తం కలెక్టరేట్ కు విచ్చేసే ప్రజలకు వేసవి ఎండ కారణంగా దాహార్తిని తీర్చేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. సంయుక్త కలెక్టర్ చలివేంద్రంలోని మంచినీటిని స్వయంగా సేవించడంతోపాటు డీసీఎంఎస్ అధ్యక్షులు బండి రామకృష్ణకు కూడా మంచినీరు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, పలువురు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేజర్లలో అమరజీవి కి ఘన నివాళులు

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పువ్వాడి శ్రీనివాసరావు



**చేజర్ల మార్చి 16 (వార్తాప్రభ)** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చేజర్ల మండల కేంద్రములో చేజర్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చేజర్ల బస్టాండ్ సెంటరు మరియు ఆదురుపల్లి బస్టాండ్ సెంటర్లో ఉన్నటువంటి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పువ్వాడి శ్రీనివాసరావు దేవతి రమేష్, అమరా జనార్దన్ రావు దేవతి సుబ్బారావు అమర్తలూరు ప్రభాకర్ రావు నాగేశ్వరరావు మాదాల కమలేష్ నాయుడు సుధాకర్ భాను తేజ మునగా ఆంజనేయులు తదితర ఆర్యవైశ్య సంఘం సభ్యులు అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించి అనంతరం అందరికీ స్వీట్లు పంచడం జరిగినది.

## కావూరి సాంబశివరావు కి నివాళులు అర్పించిన కౌన్సిల్.





**మచిలీపట్నం మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సోమవారం నిర్వహించిన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి, మాజీ ఎంపీ కావూరు సాంబశివరావుకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. వీరు 1984, 89, 98, లలో మూడుసార్లు మచిలీపట్నం నియోజకవర్గ నుండి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయ్యారని, తదుపరి ఏలూరు పార్లమెంటులో రెండు విడతలుగా ఎంపీగా సేవలందించి, కేంద్ర మంత్రిగా పనిచేశారని పలువురు కౌన్సిల్ సభ్యులు గుర్తు చేసుకున్నారు. నిరంతరం ప్రజా సేవలో తరించారని కొనియాడారు. తొలుత మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ నియోజకవర్గ పార్లమెంటు పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేసి ఎంపీ అంటే కేవలం ముఖ్యమైన నాయకులకు మాత్రమే అందుబాటులో ఉండడం కాకుండా గ్రామ గ్రామాన ప్రజలను స్వయంగా కలిసి వారి సాధకబాధకాలు తెలుసుకున్నారన్నారు . మొట్టమొదటిగా ఈ సాంప్రదాయం ఆయనతోనే ప్రారంభమైందన్నారు. 40 సంవత్సరాల క్రితం టీవీ అనేది కేవలం డబ్బున్న వారి ఇంటికే పరిమితమైన రోజుల్లో, మారుమూల పల్లెటూళ్లలో పంచాయతీ ఆఫీసుల్లో, దేవాలయాల్లో, ప్రజలు అందరూ కూర్చుని టీవీ ద్వారా వీక్షిస్తూ రాష్ట్రంలో జరిగే అన్ని పరిణామాలు తెలుసుకునే అవకాశాన్ని కల్పించినటువంటి ప్రజా సేవకులు కావూరు సాంబశివరావు అని కొనియాడారు. కార్పొరేటర్ సుబ్బన్న మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ అనే పథకం ద్వారా టైలరింగ్ ,హెవీ డ్రైవింగ్, షార్ట్ హ్యాండ్, కంప్యూటర్, ఎలక్ట్రీషియన్, డిజిటల్ మెకానిక్ కోర్సులు ఉచితంగా ట్రైనింగ్ క్లాస్ లు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా సర్టిఫికెట్లు ఇప్పించిన ఘనత కావూరు కే దక్కుతుందన్నారు. కావూరు అందించిన సేవలను పలువురు కార్పొరేటర్లు కొనియాడారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు యావన్మంది కావూరు సాంబశివరావు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదుపరి 10 నిమిషాలు కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేశారు.

## "మేయర్" ముచ్చట తీర్చుకున్న డిప్యూటీ మేయర్లు.



**మచిలీపట్నం మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పదవి అంటే ఎవరికైనా ప్రీతి. పదవి పొంది ప్రజా హృదయాల్లో స్థానం సంపాదించాలి అని ప్రతి ఒక్కరికి ఉంటుంది. కొన్ని కొన్ని సందర్భాలలో కొంతమందికి అది సాధ్యమవుతుంది. మరి కొంతమందికి సాధ్యం కాదు. ఇంకొంత మంది ఒక్క రోజైనా, ఒక్క గంటైనా పదవి పొంది పదవి కలను సహకారం చేసుకుంటారు. సరిగ్గా ఇదే మచిలీపట్నం నగరపాలక సంస్థలో జరిగింది. మచిలీపట్నం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్లు ఆఖరి సమావేశంలో మాడపాటి వెంకటేశ్వరమ్మ, శీలం భారతి నాగ కుసుమరాణి లు సోమవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో మేయర్ స్థానాన్ని అధిష్టించి "మేయర్" పదవి ముచ్చట తీర్చుకున్నారు. తాము కూడా మేయర్ పదవిలో తమను చూసుకోవాలి అనే కోరికను తీర్చుకున్నారు. మచిలీపట్నం కౌన్సిల్ సమావేశం ను మేయర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. తదుపరి 10 నిమిషాలు కౌన్సిల్ సమావేశానికి బ్రేక్ ఇచ్చారు. కౌన్సిల్ సమావేశం బ్రేక్ అనంతరం తొలుత డిప్యూటీ మేయర్ మాడపాటి వెంకటేశ్వరమ్మ మేయర్ స్థానాన్ని అలంకరించి సభను నిర్వహించారు. మరి కాసేపట్లోనే మరో డిప్యూటీ మేయర్ శీలం భారతి నాగ కుసుమ రాణి మేయర్ స్థానాన్ని అలంకరించి కౌన్సిల్ సమావేశాన్ని జరిపించారు. మొత్తం మీద ఎన్నడూ లేని రీతిలో ఆఖరి సమావేశం ఇద్దరు మహిళలు మేయర్ స్థానాన్ని అలంకరించారు. మహిళలైన మేయర్, డిప్యూటీ మేయర్లు ముగ్గురూ సభను నిర్వహించడం అక్కడున్న కార్పొరేటర్లు ఆనందం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు డిప్యూటీ మేయర్లుగా కొనసాగిన ఇరువురు మహిళలు, ఒకరి తర్వాత ఒకరు మేయర్ స్థానాన్ని అలంకరించి ఆనందించారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు**
**నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్న హన్మంత్ రెడ్డి.**
**భక్తులతో కిక్కిరిసిన మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణం.**





**కుత్బుల్లాపూర్/దూలపల్లి మార్చి 16, (వార్తాప్రభ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దూలపల్లిలో వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ వారు చేసిన ఏర్పాట్లను ఆయన అభినందించారు.

**హన్మంత్ రెడ్డికి ఘన సన్మానం** దర్శనం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హన్మంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ వేడుకను వీక్షించేందుకు దూలపల్లి మరియు పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ శివనామ స్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అమెరికా యుద్ధోన్మాదం నశించాలి.

**● గ్యాస్ ధరలు తగ్గించాలి ● సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్ ● జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద ఖాళీ సిలిండర్లతో సిపిఐ వినూత్న నిరసన.**
**● యుద్ధాల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలపై భారమా? - పాలకులపై ధ్వజం. ● గ్యాస్ బుకింగ్ సమస్యలను, అదనపు వసూళ్లను అరికట్టాలని హెచ్చరిక.**



**జగద్గిరిగుట్ట, మార్చి 16, (వార్తాప్రభ)** :అమెరికా, ఇజ్రాయేల్ చేస్తున్న యుద్ధోన్మాద చర్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా అశాంతి నెలకొనడమే కాకుండా, సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ విమర్శించారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా సోమవారం జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లను ప్రదర్శించి భారీ నిరసన చేపట్టారు.

**యుద్ధం ఎక్కడ జరిగినా నష్టం 'పేదవాడికే!** ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ.. ప్రపంచ సంపద అంతా తన గుప్పెట్లో ఉండాలని అమెరికా భావిస్తోందని, ట్రంప్ హయాంలో జరుగుతున్న యుద్ధాల వల్ల అంతిమంగా 99 శాతం ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలే నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం వల్ల గ్యాస్ ధరలు పెరిగాయని సాకులు చెప్పే పాలకులు, ఆ యుద్ధాలను ఆపాలని కోరే వారిని విమర్శించడం సరికాదన్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లినప్పుడే సామాన్యుడికి ధరల నుండి విముక్తి లభిస్తుందని పేర్కొన్నారు.

**గ్యాస్ సరఫరాలో అవకతవకలపై ఆగ్రహం** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సరఫరాలో ఆటంకాలు లేవని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బుకింగ్ కావట్లేదని ఉమామహేష్ ధ్వజమెత్తారు. ఒకవేళ బుకింగ్ అయినా సిలిండర్ పై రూ. 100 నుండి 200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని, దీనిపై ప్రజాప్రతినిధులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని డిమాండ్ చేశారు. అబద్ధాలతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి, పార్టీ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, మండల కోశాధికారి సదానంద్, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సభ్యులు ఇమామ్, రవి, సామెల్, కొండయ్య, విజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నామినేషన్ దాఖలు చేసిన మల్లేష్ యాదవ్ ప్యానల్.



**కూకట్ పల్లి,మార్చ్16(వార్తాప్రభ):** వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లోని వెల్ఫేర్ అసోసియేషన్ కు నామినేషన్ దాఖలు చేసిన మల్లేష్ యాదవ్ ప్యానల్. సోమవారం హనుమాన్ నగర్ ఎలక్షన్ కమిషన్ సభ్యులు జి.రాములు,ఏక్నాథ్, టైల్స్ శ్రీనివాస్, వారి నామినేషన్ ఆమోదించి వారికి గుర్తులు కేటాయించడం జరిగింది. మల్లేష్ అధ్యక్షులు తలుపులు గుర్తు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ టీవీ గుర్తు,కోశాధికారి వీరేష్ కు నిచ్చెన గుర్తు కేటాయించడం జరిగింది. అనంతరం మల్లేష్ యాదవ్ ప్యానల్ సభ్యులు మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు తలుపులు,టీవీ,నిచ్చెన,గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాలనీవాసులకు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కాలనీ వాసులు టీ.నర్సింలు, బాలు యాదవ్,ఎర్రన్న,సోపాన్ రావు,శంకర్ సింగ్,కాసిం,శ్రీకాంత్ యాదవ్,కురుమూర్తి,చంద్రయ్య పాల్గొన్న రావు,రవి,కాలనీవా సులు తదితరులు పాల్గొన్నారు.నామినేషన్ దాఖలు చేసిన మల్లేష్ యాదవ్ ప్యానల్.

# పేద ఆటో వాలాకు పెద్దన్న సాయం!!

**● మానవత్వం చాటుకున్న విహెచ్ఆర్ ఫౌండేషన్ ● వధువు వివాహానికి 20వేల ఆర్థిక చేయూత**
**● పేదల సంక్షేమమే ధ్యేయంగా హరీష్ రెడ్డి సేవలు**

**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 16 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గంలో సోమవారం నాడు ఆత్మీయత ఉట్టిపడే రీతిలో సాగిన పెళ్లి వేడుకల్లో బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు, వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సందడి చేసి నూతన వధూవరులను నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ముఖ్యంగా గోదావరిఖని ఆటో యూనియన్ నాయకులు ఈర్ల ఐలయ్య కుమార్తె వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రెడ్డి, కేవలం శుభాకాంక్షలు తెలపడమే కాకుండా ఆ కుటుంబానికి పెద్దన్నగా నిలిచి వివాహ ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంది. కష్టాల్లో ఉన్న వారికి వెన్నుముకగా నిలవడమే ఫౌండేషన్ ఆశయమని చాటిచెబుతూ, రెక్కాడితే గానీ డొక్కాడని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, పేద డ్రైవర్ల కుటుంబాలకు ఏ అవసరం వచ్చినా తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు. రాజకీయ నాయకుడిగా కంటే సేవా గుణం కలిగిన మనిషిగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటున్న హరీష్ రెడ్డి వెంట ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి



జాహిద్ పాషా, కడార్ల శ్రీధర్, మాటేటి రాజేశం, బండి రాజు, ఎల్కపల్లి అంజయ్య, ఎంపెల్లి నారాయణ, బూరుగు వంశీ, కృష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొని నూతన దంపతులను దీవించారు. ఆడంబరాల కంటే ఆత్మీయతకే ప్రాధాన్యతనిస్తూ, సామాన్యుల ఇంటి వేడుకల్లో పాలుపంచుకుంటూ హరీష్ రెడ్డి చేస్తున్న ఈ సాయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# కాంగ్రెస్ తీరు సనాతన ధర్మ వ్యతిరేకం

**● బిజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు ధ్వజం! ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "ప్రాక్టీసింగ్ హిందూ" అయితే ఎమ్మెల్యే సామేల్ వ్యాఖ్యలపై ఎందుకు మౌనం? ● గాంధీ భవన్‌లో హిందూ దేవతల పట్ల గౌరవం లేని ప్రవర్తన - ప్రసాద్ రావు విమర్శ. ● కాంగ్రెస్ నాయకత్వం హిందూ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్.**

**హైదరాబాద్, మార్చి 16, (వార్తాప్రభ)** :తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానం, ప్రవర్తన సనాతన ధర్మానికి మరియు హిందూ భావజాలానికి వ్యతిరేకంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు తీవ్రంగా విమర్శించారు. ఆదివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీ పుట్టుకలోనే విదేశీ తత్వం ఉందని, భారతీయ సంస్కృతి పట్ల ఆ పార్టీకి కనీస అనుబంధం లేదని దుయ్యబట్టారు.

**నిజమైన హిందువువైతే స్పందించాలి!**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను "ప్రాక్టీసింగ్ హిందూ" అని చెప్పుకుంటున్నా, హిందూ ధర్మాన్ని కించపరిచే వ్యాఖ్యలు జరిగినప్పుడు మౌనం వహించడం వెనుక ఉన్న మర్మమేమిటని ప్రసాద్ రావు ప్రశ్నించారు. ఎమ్మెల్యే మందుల సామేల్ బహిరంగ వేదికపై సనాతన సంప్రదాయాలను అవమానించినా, మూడు రోజులు గడిచినా కాంగ్రెస్ నాయకత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. ఇది ప్రజలను మభ్యపెట్టే రాజకీయ ప్రదర్శన తప్ప నిజమైన విశ్వాసం కాదని విమర్శించారు.

**సలహాదారుల ప్రభావం – హిందూ వ్యతిరేక ధోరణి**రాష్ట్ర స్థాయిలో రేవంత్ రెడ్డికి సలహాదారులుగా ఉన్న వ్యక్తులు నాస్తికవాదులమని, దేవుడిని నమ్మమని చెప్పుకునే వారేనని ప్రసాద్ రావు ఆరోపించారు. విద్యా కమిషన్ చైర్మన్ నివేదిక వంటివి హిందూ వ్యతిరేక ధోరణికి నిదర్శనాలని పేర్కొన్నారు. మూసీ నదిపై వస్తున్న వ్యాఖ్యలు చారిత్రక



అవగాహన లేనివని, "ఈశా" అనే పదానికి ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఈశ్వర భావన ఉందని వివరించారు.

**క్షణిక రాజకీయాల కోసం 'రేవంతుద్దీన్' అవతారం!**గతంలో రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరును ప్రస్తావిస్తూ, రాజకీయ అవసరాల కోసం ఆయన "రేవంతుద్దీన్"గా మారుతున్నారని ఎద్దేవా చేశారు. హిందూ సమాజ భావోద్వేగాలను దెబ్బతీసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేదా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పొట్టి శ్రీరాములు త్యాగ ఫలమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ

**● సాంఘిక అసమానతలు, దురాచారాలపై కూడా పొట్టి శ్రీరాములు ● అమరావతిలో 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్' పేరుతో పొట్టి శ్రీరాములు స్మృతివనం ● మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్**
**● ఇబ్రహీంపట్నంలో అమరజీవికి నివాళులు**



**ఇబ్రహీంపట్నం, మార్చి 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రభ: భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పోరాడిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే వసంత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ పొట్టి శ్రీరాములు అంటూ నినదించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ అమరజీవి త్యాగస్ఫూర్తిని భావితరాలకు చాటి చెప్పే విధంగా 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్' పేరుతో అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా ఆయన స్మృతివనంలో 58 అడుగుల ఎత్తైన భారీ కాంస్య విగ్రహాన్ని



ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు పోరాటం చేశారని గుర్తు చేశారు. తన పోరాటంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారన్నారు. పొట్టి శ్రీరాములు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ సాధన కోసమే కాకుండా సాంఘిక అసమానతలు, దురాచారాలపై కూడా పొట్టి శ్రీరాములు పోరాడారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వృథా కానివ్వకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తరలిన కూటమి కుటుంబ సభ్యులు, ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకుడు నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల), జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అమరజీవి ఆత్మ త్యాగం ఎనలేనిది...



**గుడ్లవల్లేరు: మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మ త్యాగం ఎనలేనిదని గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పొట్లూరి రవికుమార్ అన్నారు. గుడ్లవల్లేరులో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆర్యవైశ్య యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ పొట్లూరితో పాటు నెహ్రూ పశువుల సంత కమిటీ డైరెక్టర్ పోలవరపు వెంకట్రావు విచ్చేసి స్థానిక వార్ఫురోడ్డులో అమరజీవి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అమరజీవిని గౌరవిస్తే...రాష్ట్రాన్ని గౌరవించినట్లేనని శ్రీ సాయి విద్యానికేతన్ అధినేత సింగంశెట్టి ఆదినారాయణ(చినమాస్టారు) కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులతో కలిసి అమరజీవి జయంతి వేడుకలను చేపట్టారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన త్యాగాన్ని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ గుర్తు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు వల్లభనేని రంగబాబు, కోగంటి కష్ణ, వైశ్య ప్రముఖులు కంతేటి సుబ్బారావు, శివయ్య, బాలాజి, మురళీ, బాల సుబ్రహ్మణ్యం, బద్రి, చిట్టూరి శ్రీనివాసరరావు, డెప్యూటీ ఎంపీడీఓ అంజనాదేవి, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఇంటిపన్ను వసూళ్లు ప్రశంసనీయం....



**గుడ్లవల్లేరు: మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి**మండలంలోని పెంజెంద్ర, వేమవరం గ్రామాల్లో ఇంటిపన్నులను నూరు శాతం వసూళ్లు చేయించిన ఆ గ్రామ పంచాయితీల కార్యదర్శి పామర్తి దుర్గా నాగ మల్లేశ్వరరావును ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, డెప్యూటీ ఎంపీడీఓ జీఎస్ఎస్ అంజనాదేవి ఆదివారం ప్రశంసించారు. వేమవరంలో రూ. 3.78లక్షలు, పెంజెంద్రలో రూ. 3.60లక్షల వసూళ్లలో కార్యదర్శి నాగ మల్లేశ్వరరావుకు సహకరించిన గ్రామ సర్పంచులు రేమల్లి తాతబ్బాయ్, మన్నెం పద్మావతి, సిబ్బందిని అధికారులు ప్రశంసించారు.

## అమర జీవి పొట్టి శ్రీరాములుకి నివాళులర్పించిన వైద్యశాఖ



**కోడూరు, మార్చి 16 (వార్తా ప్రభ)** : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కోడూరు మండల పరిధిలోని స్వతంత్ర పురం ప్రభుత్వ వైద్యశాల వద్ద వైద్యాధికారిని రాణి సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు యొక్క గొప్పతనాన్ని డాక్టర్ రాణి సంయుక్త వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలు అందుకున్న 18 ఫిర్యాదులు




**విజయవాడ పశ్చిమ మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కమిషనర్ ధ్యానచంద్ర ప్రజల నుండి 18 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును తీసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాలకు సంబంధించి ఎక్కువ వినతులు వస్తున్నాయని, అధికారుల సమన్వయంతో వీటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరవ్యాప్తంగా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కమిషనర్ వివరించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రధాన రహదారుల్లో 92 చలివేంద్రాలను ఏర్పాటు చేశామని, గత ఏడాది కంటే వీటి సంఖ్యను పెంచామని పేర్కొన్నారు. కేవలం మనుషులకే కాకుండా, మూగజీవాల కోసం కూడా ప్రత్యేకంగా నీటి వసతి కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని డ్రైనేజీ కాలువల పూడికతీత పనులను భారీ ఎత్తున చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు.ఈ వారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలు మొత్తం 18 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక 5, ఇంజనీరింగ్ 7, హౌసింగ్ 2, ప్రజారోగ్యం 1, రెవెన్యూ 1, ఎస్టేట్ విభాగం 2 అందుకున్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఎ.రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణ మూర్తి, డెప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, యస్ ఈ (వర్క్స్) చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస్, గోపాలకృష్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు, వి ఏ ఎస్ డాక్టర్ డి.హరీష్ పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి



**రెడ్డిగూడెం మార్చి 16(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం మండల కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలుగు యువత నాయకులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి , ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి (పెదబాబు) , ఉయ్యూరు రమేష్ రెడ్డి తెలిపారు.తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని వారు అన్నారు.ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.తెలుగు ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నత త్యాగమూర్తి ఆయన అని కొనియాడారు.అలాంటి మహనీయుడి జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తి యువతకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.తెలుగు భాష, సంస్కృతి మరియు ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ సేవకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.తెలుగు ప్రజల అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని యువతకు సూచించారు.ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు కి మరొకసారి ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యనిర్వాహక వర్గ సభ్యులు ( తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ సభ్యులు ) నందిగామ శ్రీనివాసరావు , రెడ్డిగూడెం ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి గాదె వినోద్ కుమార్ ,టిడిపి యువనాయకులు చాట్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి భక్తుల కోలాహలం...



**గుడ్లవల్లేరు: మార్చి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి** మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల సందడి ఆదివారం కోలాహలంగా మారింది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. స్వామివారి పల్లకీ సేవలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థిక సాయంతో జరిగింది. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు వసతుల్ని కల్పించారు.

# సవాళ్లు ఎదుర్కొన్నాం.... సంతృప్తిగా వైదొలగుతున్నాం

## కౌన్సిల్ చివరి సమావేశంలో సభ్యుల అభిప్రాయాలు









**పెదన,మార్చి 16 (వార్తాప్రభ) :** తమ పదవీకాలంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొని చివరకు సంతృప్తిగా వైదొలగుతున్నామని సీనియర్ వైసీపీ కౌన్సిలర్ కటకం ప్రసాదు అన్నారు. సోమవారం జరిగిన కౌన్సిల్ చివరి సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలను ఇతర సభ్యులు అధికారులతో పంచుకున్నారు. తాము పగ్గాలు చేపట్టే నాటికి పున్న జీరోఆదాయం నుంచి మూడు కోట్ల రూపాయల నిల్వ తో పాలన ముగిస్తున్నాము. నిధులు లేక కొన్ని పనులు చేయలేకపోయాము. హిందూ స్మశాన వాటిక అభివృద్ధితోపాటు అనేక పనులను చేసాము. అధికారుల సహాయ నిరాకరణతో శిలాఫలకాలు వేయించుకోలేకపోయాము. భగవంతుడు మరింత ఆయుషు పెడితే భవిష్యత్తులో తామెంటో చూపిస్తాము.

**దోపిడీని అరికట్టాము - గరికముక్కు చంద్రబాబు..** గత పాలనలో జరిగిన దోపిడీ అవినీతి ని తాము అరికట్టగలిగాము. ఇకపై గట్టి ప్రతిపక్ష పాత్ర పోషిస్తాము.

**అభివృద్ధిలో పక్షపాతం చూపారు- జనసేన సభ్యురాలు మట్టా శివ పావని..** తన వార్డుకు సంబంధించినంతవరకు వైసీపీ పాలకవర్గం నన్ను ఇబ్బంది పెట్టడమే కాక అభివృద్ధిలో పక్షపాతం చూపింది. మామయ్య స్ఫూర్తి భర్త సహకారంతో రాజకీయాలు చేశాను. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే కొంతమేర అభివృద్ధి జరిగింది.

**చేస్తున్న చిన్న ఉద్యోగం మానేసి కౌన్సిలర్ గా-సిరివెళ్ల జయేష్..** రాజమండ్రిలో చిన్న ఉద్యోగం చేస్తున్న తాను జోగి రమేష్ స్ఫూర్తి తో రాజకీయాల్లోకి వచ్చి కౌన్సిలర్ ను అయ్యాను. కోటి 40 లక్షలతో వార్డును అభివృద్ధి పరిచాను. 2014-2019 మధ్య అభివృద్ధి సూన్యం. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

## టెన్త్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన డాక్టర్ నాగేశ్వరావు



**తిరువూరు,మార్చి 16 (వార్తాప్రభ) :** తిరువూరు రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు ముందుగా అభినందనలు శుభాకాంక్షలు మీరు ఇంటి నుండి పరీక్ష కేంద్రాలకు వెళ్లేటప్పుడు మనకు ప్రత్యక్ష దేవుళ్ళు అయినా అమ్మానాన్న కాళ్లకు నమస్కరించి బయలుదేరి వచ్చేటప్పుడు ఇన్ని సంవత్సరాలు మనకు విద్యాబుద్ధులు జ్ఞానం సాంప్రదాయం విలువలు నేర్పిన గురుదేవులకు నమస్కరించి వారి ఆశీస్సులు తీసుకొని మీ స్నేహితులతో కలిసి పరీక్ష కేంద్రాల వద్దకు వచ్చి లోపలికి వెళ్ళిన తర్వాత మీకు ఇష్టమైన దేవుళ్లకు నమస్కారం చేసి పరీక్ష రాయటం ప్రారంభించండి మీరు రాసే ప్రతి పరీక్షలు ఉత్తీర్ణత సాధించి పరీక్షలు పాస్ అయి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరుతూ జయ కృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు గారు ఎండి జనరల్ ఫిజీషియన్ తిరువూరు

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**రౌతులపూడి,మార్చి 16 (వార్తాప్రభ) :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు తహాశీల్దారు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 58 రోజులు స్వతంత్ర పోరాటంలో ఆమరణ నిరాహార దీక్ష చేసి తనువు చాలించి భారతదేశ ప్రతి పౌరుడు గుండెల్లో నిలిచిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములని అటువంటి నాయకుడిని మనం ఎప్పుడూ స్మరించుకోవాలి అని అన్నారు. అనంతపురం పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## సౌత్ జోన్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి




**కాకినాడ,మార్చి 16 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) లో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి శ్రీమోహన్ తాతారావు సౌత్ జోన్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర కళాశాలల హ్యాండ్ బాల్ పోటీలు గత నెలలో ఏలూరు సిఆర్ రెడ్డి కళాశాలలో జరిగాయి. ఈ పోటీలలో చక్కని ప్రదర్శన కనబరిచిన శ్రీ మోహన్ తాతారావు యూనివర్సిటీ బృందంలో స్థానాన్ని సాధించి, ఈనెల 17 నుండి 21వ తేదీ వరకు తమిళనాడు విట్ లో జరగనున్న సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.సౌత్ జోన్ పోటీలలో చక్కని కనబరిచి ఆలిండియా పోటీలకు ఎంపిక కావాలని అన్నారు. హ్యాండ్ బాల్స్ సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు ఎల్ ఎస్ వరప్రసాద్,ఎన్ కిరణ్ కుమార్,టి. తేజేశ్వరరావు అభినందించారు.

## ఘనంగా "అమరజీవి" పొట్టి శ్రీ రాములు 125 వ జయంతి వేడుకలు..



**పెనుగంచిప్రోలు, మార్చి 16 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచి ప్రోలు లో అమరజీవి పొట్టి శ్రీ రాములు 125 వ జయంతి వేడుకలు సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,వాసవి కాలనీలోని ఆయన విగ్రహానికి ఆర్య వైశ్య ప్రముఖులు పాలాబీ షేకం చేసి పూల మాలలు వేసి నివాళ్లులు అర్పించిన్నారు, ప్రత్యేక రాష్ట్రసాధాన కోసం అయిన చేసిన ప్రాణత్యాగం చిరస్మణి యమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యులు,స్థానిక నేతలు పాల్గొన్నారు..

## ప్రశాంతంగా మొదటి రోజు టెన్త్ పరీక్ష

- 4 గురు విద్యార్థులు గైర్హాజర్
- తెలుగు ప్రశ్నాపత్రంపై టెన్త్ విద్యార్థులు సంతృప్తి
- ఆందోళనగా ఎదురు చూసిన తల్లిదండ్రులు





**జి.కొండూరు,మార్చి 16 (వార్తాప్రభ) :** సోమవారం ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం గా ముగిశాయి. జి.కొండూరు మండల వ్యాప్తంగా 3 పరీక్షా కేంద్రాల నుంచి మొత్తం 590 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా వీరిలో 4 గురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని మండల విద్యాశాఖ అధికారి-2 ఎం.వీరాస్వామి తెలిపారు.మరోవైపు తెలుగు పరీక్ష కు హాజరైన పదో తరగతి విద్యార్థులు తమతోపాటు పరీక్ష రాసిన స్నేహితులతో కలిసి చిరునవ్వుతో బయటకు వచ్చారు. తమ పిల్లలను పరీక్షా హాలులోకి పంపించి పరీక్ష ఎలా రాస్తున్నారో ఏమిటోనని ఆత్రుతగా బయట ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు పరీక్ష రాసి చిరునవ్వు తో వస్తున్న తమ పిల్లలను చూసి వారి కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది.

## జాతీయ స్థాయి (సౌత్ జోన్) డిస్కస్ త్రోలో గోల్డ్ మెడల్ సాధించిన దివి యశ్వంతి



**పెడన,మార్చి 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలోని జనసేన పార్టీ బంటుమల్లి మండల నాయకులు దివి శ్రీనివాస్ కుమార్తె దివి యశ్వంతి, కేరళలో జరిగిన జాతీయ స్థాయి (సౌత్ జోన్) డిస్కస్ త్రో పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా జనసేన కుటుంబ సభ్యుల తరపున ఆమెకు అభినందనలు తెలియజేసారు. డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలవాలని ఉన్నట్టు ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన విజయాలు సాధిస్తూ, దేశస్థాయిలో ప్రతిభ కనబరిచి అనేక మందికి స్ఫూర్తిగా నిలవాలి యశ్వంతి ని ప్రోత్సహిస్తూ ఆమెకు అండగా నిలుస్తున్న తల్లిదండ్రు లకు, అలాగే నందమూరు వాసవి కాలేజీ యాజమాన్యం సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.

# రామచంద్రపురంలో అభివృద్ధి జోరు

- రూ.26.10 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం
- మంత్రి సుభాష్ చొరవతో పట్టణంలో అభివృద్ధి వేగం
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి





**రామచంద్రపురం,మార్చి 16 (వార్తాప్రభ) :** రామచంద్రపురం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలిపారు. పట్టణంలోని పలు వార్డుల్లో మొత్తం రూ.26.10 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. రాజులు కూటమి పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. స్థానిక 24వ వార్డులో రూ.14.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును వాసంశెట్టి సత్యం అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం 8వ వార్డులో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన పైపులైన్ పనులను ప్రారంభించారు. అలాగే 10వ వార్డులో రూ.6.80 లక్షలతో నిర్మించనున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణం, నియోజకవర్గంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమపాళ్లలో అమలు చేస్తున్నారని తెలిపారు. అనతి కాలంలోనే నియోజకవర్గానికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.220 కోట్లకు పైగా నిధులు రప్పించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వ పరంగా మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా కూడా మంత్రి సుభాష్ పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. రాజు, డి.శ్రీకాంత్, ఏఈలు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, కార్యదర్శి కవల నానాజీ, ఎస్కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, క్లస్టర్ ఇంచార్జి కంచుమర్తి బాబురావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన బుద్ధుడిని సందర్శించిన త్రిపుర యువత

-ఘనంగా జనచైతన్య సమితి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**గుంటూరు,మార్చి 16 (వార్తాప్రభ) :** కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మై భారత్ కేంద్రం గుంటూరు నిర్వహిస్తున్న అంతర రాష్ట్ర యువజన మార్పిడి సమ్మేళనం రెండో దశ కార్యక్రమంలో క్షేత్ర దర్శనలో భాగంగా ఆదివారం ఉండవల్లి గుహలు మరియు అమరలింగేశ్వర స్వామి ఆలయాన్ని, ధ్యాన బుద్ధుడిని అలాగే అమరావతి ఆర్కియాలజికల్ మ్యూజియాన్ని దర్శించారు. గత శుక్రవారం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి త్రిపుర రాష్ట్రం నుండి మొత్తం 37 మంది యువతి-యువకులు పాల్గొన్నారు. మై భారత్ గుంటూరు జిల్లా ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రాల మధ్య సంస్కృతి, సంప్రదాయాలు మరియు విలువల పరస్పర మార్పిడిని ప్రోత్సహించేందుకు అంతర రాష్ట్ర యువజన మార్పిడి సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా స్థానికంగా ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జన చైతన్య సమితి సొసైటీను దర్శించి జన చైతన్య సమితి కార్యకలాపాలను సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి బెన్నీ బాబు అడిగి తెలుసుకున్నారు. జనచైతన్య సమితి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కూడా ఈ సందర్భంగా ఘనంగా నిర్వహించి జనచైతన్య సమితి సొసైటీ ప్రతినిధులు గుంటూరు జిల్లా మై భారత్ ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి నీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కోలాటం మాస్టారు తుళ్ళూరు సాంబశివరావు ఆధ్వర్యం పొందుగల నుంచి మురళి కృష్ణ కోలాట బృందం తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమం లో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వ

- లాభసాటి వ్యవసాయమే ప్రభుత్వ ధ్యేయం
- గొల్లపూడిలో 'రైతన్నా మీకోసం'లో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు








**విజయవాడ రూరల్(గొల్లపూడి),మార్చి 16 (వార్తాప్రభ) :** రైతులకు కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని, డ్రిప్ టెక్నాలజీ, ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, మరియు మత్స్య శాఖల మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో సోమవారం మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతు ఇళ్లకు వెళ్లి వ్యవసాయం, సాగు పద్ధతులు, గిట్టుబాటు ధర గురించి వాకబు చేశారు. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' కరపత్రాలు అందజేశారు. నీటి భద్రత, పంటల ప్రణాళిక, ఆధునిక సాంకేతికత, ఫుడ్ ప్రాసెసింగ్, మరియు మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా రైతు కుటుంబానికి రూ.20 వేల చొప్పు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద నిధులు అందిస్తున్నట్లు వెల్లడించారు.వ్యవసాయం లాభసాటిగా మారితేనే ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతును రాజుగా నిలబెట్టాలనే సంకల్పంతో 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.యువత వ్యవసాయంపై మక్కువ చూపాలంటే వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారాలన్నారు.డ్రోన్ టెక్నాలజీ, వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రియ వ్యవసాయంతో పాటు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. స్వర్ణాంధ్ర 2047 సాధన కోసం ప్రభుత్వం రూపొందించిన పది సూత్రాల్లో ఫార్మర్ అగ్రిటెక్ కీలకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల పట్ల అవగాహన,ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి - జాయింట్ కలెక్టరు నిషాంతి




**అమలాపురం,మార్చి 16 (వార్తాప్రభ) :** ప్రతి వినియోగదారుడు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే మోసాలను అరికట్టడం సాధ్యమవుతుందని జిల్లా సంయుక్త కలెక్టరు టి. నిశాంతి అన్నారు. కలెక్ట రేట్ నందు వినియోగదారుల వ్యవహారాలు ఆహార, పౌరసరఫరాలు శాఖ ఆధ్వర్యంలో వినియో గదారుల హక్కుల దినోత్సవం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రపంచ విని యోగదారులు సురక్షితమైన ఉత్పత్తులు నమ్మకమైన వినియోగదా రులు అనే నినాదం కేవలం ఒక వాక్యం మాత్రమే కాద ని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని నేటి ఆధునిక మార్కెట్ వ్యవస్థలో విని యోగదారుడే రాజయితే, ఆ రాజు తన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉన్నప్పుడే సరైన న్యాయం చేకూరు తుందన్నారు.సురక్షిత ఉత్పత్తులు,నమ్మక మైన వినియోగదారులు అనే ఇతివృత్తంతో ఘనంగా నిర్వహించారు. వినియో గదారుల రక్షణ, హక్కులపై అవగాహన కల్పించడం, సురక్షితమైన ఉత్పత్తుల ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ఈ దినోత్సవ ముఖ్యఉద్దేశ్యమన్నా రు .డిజిటల్, ఆఫ్లైన్ మార్కెట్లలో ఉత్పత్తుల భద్రతను మెరుగుపరచడం, వినియోగదారులకు నమ్మకాన్ని కల్పించాలన్నారు. వినియోగదారుల హక్కులు సమాచారం, భద్రత,ఎంపిక, ఫిర్యాదు గురించి అవగాహన.ఉత్పత్తిలో లోపాలు ఉంటే ఫిర్యాదు చేసే విధానాలు అవగాహన పెంపొందించారు.నాణ్యత లేని వస్తువులు ప్రాణాలకు,ఆరోగ్యానికి ముప్పు కలిగి స్తాయన్నారు. కొనుగోలు చేసే ప్రతి చిన్న వస్తువుకు కూడా తప్పని సరిగా క్యాష్ మెమో లేదా బిల్లును అడిగి తీసు కోవాలన్నారు. చట్టపరమైన పోరాటంలో బిల్లు అత్యంత కీలకమైన సాక్ష్యంగా ఉంటుం దన్నారు ఆహార పదార్థాలు,మందులు కొనేటప్పుడు ఎక్స్పైరీ డేట్ చూడటం మరువరాదన్నారు. తూకాల్లో మోసాలు జరిగినా నాణ్యత లేని వస్తువులు విక్రయించినా లేదా ఎం.ఆర్.పి కంటే ఎక్కువ ధర వసూలు చేసినా వెంటనే వినియోగదారుల ఫోరమ్ను లేదా సంబంధిత అధికారులను సంప్రదించి న్యాయం పొందాలన్నారు. జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ వినియోగదారుల పక్షాన ఉండి.కల్తీ నిరోధానికి, నకిలీ వస్తువుల విక్రయాలను అరికట్టడానికి నిరంతరం తనిఖీలు చేపడుతుందన్నారు. వ్యాపారులు కూడా నైతిక విలువలతో కూడిన వ్యాపారాన్ని నిర్వహించి, సురక్షితమైన ఉత్పత్తులను మాత్రమే ప్రజలకు అందించాలని కోరారు. వినియోగదారులు మేల్కొన్న ప్పుడే మోసాలు లేని సమాజం సాధ్యమవుతుందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున తూనికలు, కొలతల శాఖ, పౌరసరఫరాల శాఖ నిరంతరం తనిఖీలు చేపడుతూ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడుతారని భరోసా ఇచ్చారు.వినియోగదారుల హక్కుల గురించి అవగాహన పెంచడానికి వారి హక్కులను రక్షించాల్సిన అవసరాన్ని గుర్తు చేయడానికి ప్రత్యేకంగా ఈ దినోత్సవాన్ని నిర్వ హిస్తారన్నారు.భద్రతకు హక్కు ,ప్రమాదకరమైన వస్తువుల నుంచి రక్షణ పొందడం.సమాచారం పొందే హక్కు,వస్తువు లేదా సేవ గురించి సరైన సమాచారం తెలుసుకోవడం,ఎంపిక చేసుకునే హక్కు వినియోగదారులకు ఉంద న్నారు,మంచి నాణ్యత ఉన్న వస్తువులను స్వేచ్ఛగా ఎంపిక చేసుకోవడం. వినియోగదారుల హక్కు,పరిహారం పొందే హక్కు నష్టానికి పరిహారం పొందే హక్కు,వినియోగ దారులకు ఉందన్నారు.ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం వినియోగదారుల హక్కులను గుర్తుచేసే ముఖ్య మైన రోజు అన్నారు. వినియోగ దారులు తమ హక్కులను తెలుసుకుని వాటిని ఉపయో గించు కోవాలని ఆమె పునరు ద్ఘాటించారు.డిఎస్ఓ అడపా ఉదయ భాస్కర్ ప్రసంగిస్తూ వినియోగదారులకు వస్తువుల నాణ్యత, ధరలు,సమాచారం గురించి అవగాహన కల్పించడం.హక్కుల రక్షణను ఉత్తేజ పరచడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రధాన హక్కులు సురక్షిత ఉత్పత్తులు పొందే హక్కు. నాణ్యత, ధరల సమాచారం పొందే హక్కు,ఎంపిక, వినియోగ హక్కు, ఫిర్యాదు చేసే హక్కు ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ వినియోగదారుల హక్కులు తెలుసు తెలుసుకొని సురక్షితమైన ఉత్పత్తులు విశ్వసనీయ మైన వస్తువులను కొనుగోలు చేయాలన్నారు.వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసే సమయంలో వాటి ధర,నాణ్యత, పరి మాణం,తయారీ తేదీ, గడువు తేదీ వంటి వివరాలను తప్పని సరిగా పరిశీలించాలని సూచించారు. ప్రతి కొనుగోలుకు బిల్ తీసుకోవడం ద్వారా మోసపూరిత వ్యాపార పద్ధతుల నుండి రక్షణ పొందవచ్చునన్నారు. నాసి రకం వస్తువులు విక్రయించినా లేదా సేవలలో లోపాలు ఉన్నా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చునన్నారు. జిల్లాలో వినియోగదారుల హక్కులపై అవగా హనా సదస్సులు నిర్వహిస్తూ, ఫిర్యాదులపై చర్యలు తీసు కుంటున్నామని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు డీఎస్ఓ ఉదయ్ భాస్కర్ డి టి వో. డి శ్రీనివాసరావు,జిల్లా మేనేజర్ పౌరసరఫ రాలు పి. శ్రీనివాస్, జనరల్ సర్జన్ డాక్టర్ రమ్యలను మార్వాడ్ సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు అదేవిధంగా విని యోగదారుల ఫారం సభ్యులను అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్లు రామయ్య, తూనికలు, కొలతల నియంత్రణ అధికారి శంకర ఈశ్వరరావు,డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ కార్తీక్, డిఎంహెచ్ఓ దుర్గారావు, దొర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - కనిమెర్లతండా

**మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్**

### టెండరు ప్రకటన

**తేది : 17-03-2026**

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, కనిమెర్లతండా గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది.26-03-2026 ఉదయం గం.11.30ల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ పనులు ఒక వ్యక్తి (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 2x500/- |
| 2) | వీధి దీపముల రిపేరు నిర్వహణ పనులు (ఎలక్ట్రిషియన్ ఒక వ్యక్తి) (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1x500/- |

నోట్ :-

1. గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసి అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీ లావుడియా మోహన్ నాయక్**
**సర్పంచ్**
గ్రామ పంచాయితీ , కనిమెర్లతండా
మైలవరం మండలం

**సం/- శ్రీ మల్లారపు కిషోర్**
**కార్యదర్శి**
గ్రామ పంచాయితీ , కనిమెర్లతండా
మైలవరం మండలం

## గ్రామ పంచాయితీ కార్యాలయం - కీర్తిరాయునిగూడెం

**మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్**

### టెండరు ప్రకటన

**తేది : 17-03-2026**

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, కీర్తిరాయునిగూడెం గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది.26-03-2026 మధ్యాహ్నం గం.2.00ల వరకు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ పనులు ఒక వ్యక్తి (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 2x500/- |
| 2) | వీధి దీపముల రిపేరు నిర్వహణ పనులు (ఎలక్ట్రిషియన్ ఒక వ్యక్తి) (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1x500/- |

నోట్ :-

1. గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసి అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీ బొర్రా శోభనాద్రి**
**సర్పంచ్**
గ్రామ పంచాయితీ , కీర్తిరాయునిగూడెం
మైలవరం మండలం

**సం/- శ్రీ మల్లారపు కిషోర్**
**కార్యదర్శి**
గ్రామ పంచాయితీ , కీర్తిరాయునిగూడెం
మైలవరం మండలం

## దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ టౌన్, గుణదల, గాంధీజీ కాలనీ, డోరు నెం.49-3-65 కాపురస్తుడు ఆలమూరి సీతారామయ్య గారి కుమారుడు ఆలమూరి సాంబశివరావు అను నా పేరుతో మచిలీపట్నం సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో ది.09-01-1987న రిజిస్ట్రీ కాబడిన నెం.118/1987 దఖలు దస్తావేజు మరియు మైలవరం సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో ది.16-6-1988 రిజిస్ట్రీ కాబడిన నెం.922/1988రు గల దఖలు దస్తావేజు నా భార్య అయిన (లేటు) ఆలమూరి సుందరి పద్మ పేరుతో గల దస్తావేజుతోపాటు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను బండికి తగిలించుకొని మా ఇంటి వద్ద నుండి సూర్యారావుపేట, సివిల్ కోర్టు వద్ద జిరాక్సు తీయించుకునేందుకు వెళ్లు సందర్భంలో ది.05-03-2026వ తేదీన మార్గమధ్యంలో జారిపడిపోయినవి. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ ఇంటి కాగితములు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

**సెల్ నెం.9676179111**

# మూడు వందల కోట్ల రూపాయల శివాలయం ఆస్తులను కాపాడండి

● శాసనసభ్యులు కాగితకు వినతి పత్రం ఇచ్చిన భక్త సమాజం



**పెడన,మార్చి 16 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన లో ఎంతో పురాతనమైన ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన ఆగస్య మహాముని ప్రతిష్ట అయినటువంటి శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం శ్రీ వేణుగోపాలస్వామి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల భక్తులందరికీ ఆరాధ్యదైవాలు పూర్వీకులైన మొగల్తూరు జమీందార్లు స్వామి వారి నిత్య నైవేద్యం అర్చనలు ఆలయ పోషణ నిమిత్తం ఎంతో ఉదారతతో విలువైన భూములను అప్పట్లో దానంగా ఇచ్చారు. ఈ విషయం ఈనాము రిజిస్ట్రేషన్ ద్వారా తెలుస్తుంది. అయితే గత కొంతకాలంగా ఈ ఆలయానికి సంబంధించిన భూముల రికార్డ్ లను తారుమారు చేసారనే వదంతులు వినిపిస్తున్నాయి. సరైన పర్యవేక్షణ లేక ఆక్రమణలకు గురవుతున్నాయి. దీనివల్ల ఆలయ ఆదాయానికి గండి పడటమే కాకుండా భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి అవసరమైన స్థలం కూడా కరువయ్యే ప్రమాదం పొంచి ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. సోమవారం నాడు శాసనసభ్యుడుని కలుసుకొని భక్తులు వినతిపత్రం అందజేశారు ఈ విషయంలో ఆయన చొరవ తీసుకుని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయవలసిందిగా భక్త సమాజం కమిటీ చైర్మన్ పంచుమర్తి రవికుమార్ కోరుతున్నారు.

# ఔదార్యం చాటుకున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

● దివ్యంగులకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్ళు అందజేత





**మైలవరం, మార్చి 16 (వార్తాప్రభ) :** దివ్యంగుల పట్ల మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. నడవలేక నిస్సహాయ స్థితిలో ఉన్న ఇద్దరు దివ్యంగులకు ఎమ్మెల్యే తన సొంత నిధుల నుంచి బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్ళు అందజేశారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ని ఇద్దరు దివ్యంగులు కలిసి సాయం అర్ధించారు. మైలవరం మండలంలోని బొర్రగూడెం గ్రామానికి కు చెందిన కాళంగి కుమారి, సబ్జపాడు గ్రామానికి చెందిన మొండితోక రాజు స్వయంగా ఎమ్మెల్యే ని కలిసి ట్రై సైకిళ్ళు కావాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తమ స్వంత నిధులు వెచ్చించి వారికి బ్యాటరీ సాయంతో ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు సమకూర్చారు. మైలవరం పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం దివ్యంగులకు ట్రై సైకిళ్ళు అందజేశారు. దీంతో దివ్యంగులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంజరు భూముల ఆక్వా రైతులకు డికెటి పట్టాలు ఇవ్వాలి



**నాగాయలంక/అవనిగడ్డ,మార్చి 16 (వార్తాప్రభ) :** బంజరు భూములలో ఆక్వా కల్చర్ చేస్తున్న రైతులకు దరఖాస్తు (డి కె టి)పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరుతూ తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు లకనం నాగాంజనేయులు, జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ కర్రి కృష్ణమూర్తి తో కలిసి వినతిపత్రం అందించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం నాగాయలంక మండల డిప్యూటీ తహసీల్దార్ మండలి కేశవికి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అవనిగడ్డ నియోజక వర్గం పరిధిలో 15 వేల ఎకరాల లో దళిత, వెనుకబడిన తరగతులకు చెందిన రైతులు ఆక్వా కల్చర్ సాగు చేస్తూన్నరన్నారు. వీరికి చెరువులకు సంభందించిన ఏ విధమైన పత్రాలు లేని కారణంగా మత్స్య శాఖ అధికారులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేయడం లేదని దీంతో,ప్రభుత్వ రాయితీ పథకాలు కూడా పొందలేక రైతులు నష్టపోతున్నారన్నారు. సర్టిఫికేషన్ ఆఫ్ కల్టివేషన్ (దరఖాస్తు) పట్టాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. తద్వారా రాష్ట్రానికి అధిక మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం ఆర్జించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగిడి తాతారావు, లంకే శ్రీనివాసప్రసాద్, కొక్కిలిగడ్డ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరంలో ప్రశాంతంగా పది పరీక్షలు 15 మంది గైర్హాజర్

● పరీక్షా కేంద్రాలను విజిట్ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

● సెంటర్ల వద్ద పోలీస్ పికెటింగ్





**మైలవరం,మార్చి 16 (వార్తాప్రభ) :** మైలవరం మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో సోమవారం ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం గా ముగిశాయి. మొత్తం 1121 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా వీరిలో 15 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని మండల విద్యాశాఖ అధికారి-2 ఎల్. బాలు నాయక్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థు లకు కనీస మౌలిక సదుపాయాలు మంచినీళ్లు, ఆరోగ్య శిబిరాలు, టాయిలెట్లు,పరీక్ష హాల్లో ఫ్యాన్లు అందుబాటులో ఉంచామని బాలు తెలియజేశారు. ఎగ్జామ్స్ సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ విజిట్ చేశారని పేర్కొన్నారు.

# హిస్టరీ రిపీట్

**ఇంటి పన్ను కట్టకపోతే కుళాయి కనెక్షన్ కట్**



**విస్సన్నపేట,మార్చి 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సురేఖ కాలంగా ఇంటి పన్నులు కట్టని వారి త్రాగునీటి కుళాయి కనెక్షన్లను డమ్మీ చేసేందుకు ఈవో హరికృష్ణ కుమార్ ఆదేశాలతో శ్రీకారం చుట్టారు. 50 ఇయర్స్ బ్యాక్ పన్నులు కట్టని వారి ఇంటి తలుపులు గేదలు బండి చక్రాలు తీసుకువెళ్లే వారని సంబంధిత యజమానులు పన్నులు కట్టి తమకు సంబంధించిన వస్తువులను తీసుకువెళ్లడం జరుగుతూ ఉండేదని చరిత్ర పునరావతం అన్న చందంగా తిరిగి ఇంటి పన్నుల బకాయిలకు సంబంధించి స్వర్ణ గ్రామపంచాయతీ ఖాతాకు జమ చేసే లక్ష్యంగా మండలంలో విస్తృతంగా ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, విస్సన్నపేట గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి హరికృష్ణ కుమార్ తో పాటు మిగిలిన గ్రామపంచాయతీలలో కూడా ఇంటి పనులు మంచినీటి కుళాయి పనులు వసూళ్లకు పగలనకా రాత్రనకా ఎండనకా ఫుల్ టైం ప్రజల మధ్యనే ఉండటం వారికే చెల్లిందని సర్వత్రా అనుకుంటున్నారు.

# తనదైన ముద్రతో ప్రజా సేవలో ముందుంటున్న ఆదిత్యుడు



**పెద్ద పాలపర్రు,మార్చి 16 (వార్తాప్రభ) :** ముదినేపల్లి మండలం, వణుదుర్రు గ్రామ నివాసి, నిరుపేద వ్యవసాయ కూలి చీమట శివ నాగరాజు నివసిస్తున్న పూరి గుడిసె అగ్నికి అహుతై,కుటుంబముతో నిలువ నీడని కొల్పోయి,కట్టు బట్టలతో వున్నారనే విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకొని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి తనయుడు ఆదిత్య చౌదరి తక్షణ సహాయం గా రూ.10,000 లని అందించారు. అదే విధంగా ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ కి తెలియచేసి ప్రభుత్వము ద్వారా సహాయ,సహకారాలు అందేలా చర్యలు తీసుకునేలా ప్రయతిస్తానని భాదిత కుటుంబానికి ధైర్యాన్నిచారు. ఈ కార్యక్రమం లో గన్నమనేని శివ,వీరమల్లు చంటి,గుడవల్లి బాలాజీ,వీరమల్లు నాగముని,బొల్లా మోహన్,రాజులపాటి శ్రీను మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# పాడుపడ్డా భవనాల వద్ద ఉన్న యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ కిషోర్ బాబు



**మైలవరం,మార్చి 16 (వార్తాప్రభ) :** స్కూల్లు మరియు కాలేజీల పరిసర ప్రాంతాలలో ఈవ్‌టీజింగ్, అనవసరంగా యువకులు తిరగడం వంటి ఘటనలను కట్టడి చేయడంపై మైలవరం పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మైలవరం గర్ల్స్ హైస్కూల్ సమీపం లోని పాడుబడిన భవనాల వద్ద అనుమానాస్ప దంగా తిరుగుతున్న కొంతమంది యువకులను పోలీసులు పట్టుకుని విచారించగా అంతట వారు సరదాగా అక్కడికి వచ్చామని పోలీసులకు తెలిపారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి వారి తల్లిదండ్రులను పిలిపించారు.

**పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి-సీఐ కె.కిషోర్ బాబు..** పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మైలవరం సీఐ కె.కిషోర్ బాబు తల్లిదండ్రులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మొదటి తప్పుగా భావించామని, ఇకపై ఎవరైనా స్కూల్స్ , కాలేజీ ల వద్ద అనవసరంగా తిరగడం, ఆడపిల్లలను వేధించడం, వెంబడించడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎక్కడ తిరుగుతున్నా రు అనేది గమనించాలని సూచించారు.

# పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించిన భా జ పా నాయకులు



**నందిగామ,మార్చి 16 (వార్తాప్రభ) :** సోమవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ-ంనగంటి కామేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పిట్టల శ్రీదేవి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తొర్లికొండ సీతారామయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి తులసి కృష్ణ ,మాజీ కోకన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, మాజీ పట్టణ అధ్యక్షులు పులిపాటి లక్ష్మణరావు,రామాలయ డైరెక్టర్ రామాచారి, నాయకులు బండారు కేదారేశ్వర శర్మ,ఎస్కే సైదా, రజియా బేగం, పిట్టలగంగాధర్,ఇరుకుల రాజు ,డాక్టర్ సత్యనారాయణ,రాఘవ రమణ,వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ చైర్మన్ కనకాల మోహన్ రావు,బాణాల నరసింహారావు మరియు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి కీ అమరావతి తరలి వెళ్లిన మహిళలు...



**పెనుగంచిప్రోలు, మార్చి 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా 58 అడుగుల పొట్టి శ్రీ రాములు విగ్రహావిష్కరణకు అమరావతి కి బయలుదేరి బస్సు లో మహిళలు తగిలి వెళ్లారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరావు, నల్లపునేని కొండ, మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి, తెలుగు మహిళా నాయకురాలు కోట సుధారాణి, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఆజాద్ పాల్గొన్నారు..

# మొదటి రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు - ఎం ఈ ఓ..



**పెనుగంచిప్రోలు,మార్చి 16 (వార్తాప్రభ) :** మొదటి రోజు ప్రశాంతంగా పదవతరగతిపరీక్షలు,పెనుగంచిప్రోలు మండలంలో రెండు సెంటర్లలో 48ూమంది పిల్లలు సోమవారం నుండి ఏప్రిల్ 1 వ తేదివరకు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు,మొదటి రోజు సోమవారం 480 మంది విద్యార్థుల కు 477 విద్యార్డులు హాజరైన్నారు, ముగ్గురు విద్యార్థులు పరీక్ష లో పాల్గొనలేదు, బాలుర హై స్కూల్ లో 250 మంది విద్యార్థుల కు 249 హాజరయిన్నారు, బాలికల పాఠశాల లో 230 మంది విద్యార్డులకు 228 హాజరైన ట్లు ఎం ఈ ఓ రవీంద్ర నాయక్ తెలిపారు..పోలీసులు మాస్ కాఫీ జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలి...

**-టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్...**



**అమరావతి,మార్చి 16 (వార్తాప్రభ) :** తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించటం కోసం ప్రాణతాగ్యం చేసిన పొట్టి శ్రీరాములు కు ఘన నివాళి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పొట్టి శ్రీరాములు జయంతిని పుష్కరించుకునే ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు పొట్టి శ్రీరాములు ఆసియా సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన కోరారు త్యాగానికి నిదర్శనంగా పొట్టి శ్రీరాములు కాశ్య విగ్రహం పొట్టి శ్రీరాములు త్యాగం ఎన్టీఆర్ ఆశయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తున్నారని పాతర్ల రమేష్ కొనియాడారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188